Crime Mirror
QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
5-12-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:13
సంచిక: 23

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD






# వణికించిన భూకంపం

హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, వరంగల్, కరీంనగర్, నల్లగొండ జిల్లాలపై ప్రభావం

ఏపీలోనూ పలు ప్రాంతాల్లో ప్రకంపనలు

భయంతో ఇళ్ల నుంచి ప్రజల పరుగులు

నేను కూడా ఆందోళనతో బయటకొచ్చా ములుగు కలెక్టర్ దివాకర

వారంపాటు తదనంతర ప్రకంపనలు!

## రాష్ట్రంలో 5.3 తీవ్రతతో కంపించిన భూమి.. ఉదయం 7.27కు ప్రకంపనలు

## 3 నుంచి 7 సెకన్ల వరకు ప్రభావం.. మేడారంలో 40 కి.మీ. లోతులో కేంద్రం

బుధవారం ఉదయం ములుగు జిల్లాలో భూకంపం సంభవించింది. దీని ప్రభావం రెండు తెలుగు రాష్ట్రాలపై పడింది. కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో ప్రకంపనల తీవ్రత అధికంగా కనిపించింది. కూర్చున్న చోట చాలా మంది వణికిపోయారు. తెలంగాణలోని ఆదిలాబాద్ నుంచి ఇటు ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరి జిల్లాల వరకు భూకంప ప్రభావం కనిపించింది.

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** 4 డిసెంబర్ 2024 బుధవారం ఉదయం 7 గంటల 27నిమిషాలకు రిక్టర్ స్కేల్‌పై 5.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. వరంగల్ కు ఈశాన్యంగా 85కిలోమీటర్లు, హైదరాబాద్‌కు ఈశాన్యంగా 218, విజయవాడకు ఉత్తరంగా 212 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు తెలిపింది. భూమికి 40కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించినట్లు గుర్తించారు. తెలంగాణలో గడచిన 50ఏళ్లలో ఇదే అతిపెద్ద భూకంపం అని చెప్పుకోవచ్చు.

మిగతా 2లో

# ఉద్యోగ, ఉపాధి కల్పనే నా ధ్యేయం

## తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి నా ధ్యేయం

## ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి ఆగదు

ఉద్యోగాల ఊసే లేకుండా గత పదేళ్ల కాలంలో పాలన

యువకులను రెచ్చగొట్టేలా బీఆర్ఎస్ వ్యవహరిస్తుంది

రాష్ట్రాన్నినిరుద్యోగులు పోరాటం చేసి సాధించుకున్నారు

వారి ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు

అన్ని అవకాశాలను నిరుద్యోగులకు చేరువ చేస్తుంది

ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే 54 వేలకు పైగా ఉద్యోగాలు

యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం

యువకుల్లో వృత్తి నైపుణ్యతను పెంపొందించే చర్యలకు శ్రీకారం

ఏషియా పసిఫిక్ జోన్లో రెండో సెంటర్

హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్

తెలంగాణలో పెట్టుబడులకు కుదిరిన ఒప్పందం

గూగుల్‌తో సీఎం రేవంత్ రెడ్డి కీలక ఒప్పందం

యువ వికాసం సభా వేదికపై సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

గ్రూప్-4 అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత



**పెద్దపల్లి (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత తమకే దక్కుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పెద్దపల్లిలో బుధవారం ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా

# కేసీఆర్ మీద కోపంతో తెలంగాణ తల్లి రూపం మార్చొద్దు

## చరిత్ర చెరిపేస్తున్నారంటూ సీఎంపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు




**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ తల్లిని మూర్తీభవించిన స్త్రీగా రూపొందించారని.. ఆయనపై కోపంతో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారిస్తే చరిత్ర క్షమించదని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన తెలంగాణ సాహితీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి చరిత్రను చెరిపేసేందుకు యత్నిస్తున్నారంటూ మండిపడ్డారు.

మిగతా 2లో



# వీడిన ఉత్కంఠ..

## మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడణవీస్

అధికారికంగా ప్రకటించిన మహారాష్ట్ర బీజేపీ చీఫ్

నేడు సీఎంతో పాటు ఇద్దరు ఉప ముఖ్యమంత్రుల ప్రమాణం

ముంబయి, డిసెంబర్: మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుపై గత కొంతకాలంగా నెలకొన్న ప్రతిష్టంభనకు ఎట్టకేలకు తెరపడింది. మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా

# కల్యాణ శోభితం

అక్కినేని వారి ఇల్లు కల్యాణకాంతులతో వెలుగులీనింది. నాగచైతన్య, శోభిత ధూళిపాళ్ల వివాహబంధంలోకి అడుగుపెట్టారు. బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోలో వీరిద్దరి పెళ్లి వైభవంగా జరిగింది.



మిగతా 2లో



# పోలవరం భూసేకరణ, పునరావాసం బకాయిలు విడుదల

## భూసేకరణల కోసం ప్రభుత్వం రూ. 996 కోట్లను విడుదల

## డిసెంబర్ రెండో వారంలో చంద్రబాబు పర్యటన

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో కీలకమైన పునరావాసం, పరిహారం, భూసేకరణల కోసం ప్రభుత్వం రూ. 996 కోట్లను విడుదల చేసింది.

# రాజకీయ దురుద్దేశంతో ఫిర్యాదు

## నా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే తప్పుడు కేసులు

తగిన సాక్ష్యాధారాలు సేకరించకుండానే ఎఫ్ఐఆర్ నమోదు

హైకోర్టులో హరీశ్‌రావు క్వాష్ పిటిషన్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** పంజాగుట్ట పోలీస్? స్టేషన్?లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ హరీశ్?రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రాజకీయ దురుద్దేశంతో చేసిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని,





# ఆరు నెలల్లోనే ప్రభుత్వంపై వ్యతిరేకత

## ఇంత వ్యతిరేకత రావడం ఎప్పుడూ చూడలేదు

## కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ విమర్శలు

## సూపర్ సిక్స్ లేదు.. సెవెన్ లేదని జగన్ ఎద్దేవా

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ విమర్శలు గుప్పించారు. ప్రభుత్వంపై ప్రజల్లో విపరీతమైన వ్యతిరేకత ఉందని ఆయన అన్నారు.



# ఉద్యోగ, ఉపాధి కల్పనే నా ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

యువ వికాసం సభను నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రత్యేక స్టాల్స్ ను సభ వద్ద ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్ లో ఆపరేషన్ గరుడ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, డీ.ఈ.ఈ.టి, ఏ.ఎల్.ఈ.ఏ.పి, టాస్క్, ఎన్.ఎస్.ఐ.సి, న్యాక్, టామ్ కామ్, యువజన క్రీడ శాఖ, సింగరేణి సంస్థ ద్వారా కూడా స్టాల్ ఏర్పాటు చేయగా, ముఖ్య మంత్రి పరిశీలించారు. అలాగే రూ. 1024 కోట్ల 90 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు సీఎం. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఎందరో నిరుద్యోగులు పోరాటం చేసి సాధించుకున్నారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అవకాశాలను నిరుద్యోగులకు చేరువ చేస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే 54 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామని, అలాగే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువకుల్లో వృత్తి నైపుణ్యతను పెంపొందించే చర్యలకు శ్రీకారం చుట్టామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో, ఉద్యోగాల ఊసే లేకుండా పరిపాలించిందని, తాము ఉద్యోగాలు ఇస్తుంటే యువకులను రెచ్చగొట్టేలా బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి తన ధ్యేయమని, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ.. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. సోషల్ మీడియాలో తమ ప్రభుత్వంపై ఎన్నో దుష్ప్రచారాలు సాగిస్తున్నారని, తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం వాటికి సమాధానమన్నారు. ఈ కార్యక్రమంలోనే గ్రూప్-4 ద్వారా ఎంపికైన అభ్యర్థులకు యువ వికాసం సభా వేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. కాంగ్రెస్ పాలనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, పదేళ్ల పాలనను.. ఏడాది పాలనను పోల్చి చూడాలని విజ్ఞప్తి చేస్తున్నామని సీఎం రేవంత్ కోరారు. ప్రతిపక్షాల చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే అత్యధికంగా వడ్లు పండిస్తున్న జిల్లా పెద్దపల్లి అని? అన్నారు. ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. మోదీ సీఎం, పీఎంగా ఉంటూ గుజరాత్‌లో ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నియామక పత్రాలు ఇచ్చామని అన్నారు. ఉద్యోగాలపై మాట్లాడాలని మోదీ, కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కు సవాల్ విసిరారు. వడ్లు పండించమని చెప్పామని, అందుకే మద్దతు ధర, బోనస్ ఇస్తున్నామని చెప్పారు. చాలా ఏళ్ల తర్వాత ఆడబిడ్డల కళ్లలో సంతోషం చూశానని సీఎం రేవంత్?రెడ్డి వ్యాఖ్యానించారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని పేర్కొన్నారు. కోటి మంది ఆడబిడ్డలు ఓటేస్తే మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శాతవాహన వర్సిటీకి ఇంజినీరింగ్, లా కాలేజీలు మంజూరు చేస్తామని ప్రకటించారు. సీఎం వెంట ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటి పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్, ప్రభుత్వ విప్ లు ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు రాష్ట్ర స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కల్యాణ శోభితం

(మొదటి పేజీ తరువాయి)

ఈ వివాహ వేడుకకు చిరంజీవి, సుబ్బిరామిరెడ్డి, హీరో కార్తి, రామ్‌చరణ్, రానా, నాని, కీరవాణితో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. 'చైతన్య, శోభిత తమ జీవితంలో అందమైన అధ్యాయాన్ని మొదలుపెట్టారు. నాకిది భావోద్వేగభరితమైన క్షణం. శోభితను మా అక్కినేని కుటుంబంలోకి ఆహ్వానిస్తున్నాం. నాన్న ఏఎన్నార్ శతజయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఆయన విగ్రహం ముందు ఈ పెళ్లి వేడుక జరగడం గొప్ప సంతోషాన్నిస్తోంది' అని నాగార్జున తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు.

# రాజకీయ దురుద్దేశంతో ఫిర్యాదు

(మొదటి పేజీ తరువాయి)

ఈ కేసులో పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టకుండా, అరెస్ట్ చేయకుండా ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో కోరారు. సిద్దిపేటకు చెందిన చక్రధర్ గౌడ్ పంజాగుట్టలోని నాగార్జున సర్కిల్‌లో కార్యాలయం తీసుకొన్నారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 1వ తేదీన పోలీసులు 120(బి), 386, 409,506 సెక్షన్ల కింద, అలాగే రెడ్?విత్?? 34, ఐటీ యాక్ట్? కింద కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు తప్పుడు కేసు నమోదు చేశారని హరీశ్?రావు తన పిటిషన్‌లో పేర్కొన్నారు. గత రెండు దశాబ్దాలుగా రాజకీయంగా కీలకంగా వ్యవహరించడంతోపాటు 2014 నుంచి 2023 వరకు రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించారని పిటిషనర్ తరఫు న్యాయవాది పిటిషన్‌లో పేర్కొన్నారు. రాజకీయ కక్షల కారణంగానే హరీశ్?రావుపై ఫిర్యాదు చేశారని, పోలీసులు కూడా తగిన సాక్ష్యాధారాలు సేకరించకుండానే ఎఫ్ఐఆర్ నమోదు చేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. పోలీసులు తదుపరి చర్యలు తీసుకోకుండా, అరెస్ట్ చేయకుండా స్టే విధించాలని మధ్యంతర అప్లికేషన్‌లో కోరారు. 2021 మార్చిలో పంజాగుట్ట నాగార్జున సర్కిల్‌లో ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్?ను ఏర్పాటు చేశానని హరీశ్?రావుపై ఫిర్యాదు చేసిన గదగోని చక్రధర్?గౌడ్ చెప్పారు. ఈ నేపథ్యంలో రైతులను సేంద్రీయ వ్యవసాయం వైపునకు మళ్లించే దిశగా ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఏర్పాటు చేశానని తెలిపారు. గతేడాది కూడా రైతు కుటుంబాలకు చెందిన 150 మంది వితంతులకు రూ.లక్ష చొప్పున నగదును పంపిణీ చేశానని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యేతో సహా ఏ ఇతర నేతలను ఆహ్వానించలేదని చెప్పారు. ఇలాంటి సేవా కార్యక్రమాలతో తనకు మంచి పేరు వస్తుందనే స్థానిక ఎమ్మెల్యే అప్పటి మంత్రి అయిన హరీశ్?రావు తనపై కక్ష పెంచుకున్నారని గదగోని చక్రధర్?గౌడ్ వెల్లడించారు. అప్పటి నుంచి హరీశ్?రావు, అయన అనుచరుల నుంచి బెదిరింపులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ఆపకపోతే చంపేస్తామని బెదిరించారని వివరించారు. ఎన్నికల సమయంలో తనతోపాటు తన కుటుంబసభ్యులు, మిత్రుల కదలికలపై కూడా నిఘా ఉంచారని, తమ ఫోన్లను సైతం ట్యాపింగ్? చేశారని ఫిర్యాదులో వివరించారు.

# పోలవరం భూసేకరణ, పునరావాసం బకాయిలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

2026నాటికి ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును ఒక యజ్ఞంలా, 2027 నాటికి నిర్మాణం పూర్తి చేసేలా సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు మంత్రి నిమ్మల తెలిపారు. డిసెంబర్ రెండోవారంలో ముఖ్యమంత్రి పోలవరం ప్రాజెక్టును సందర్శించనున్నారు. అదేరోజు పోలవరం నిర్మాణానికి సంబంధించిన టైమ్ షెడ్యూల్ ను కూడా విడుదల చేయనున్నారు. షెడ్యూల్ ప్రకటించిన తర్వాత ఒక రోజు గానీ, ఒక గంట గానీ వృథా కాకూడదని సీఎం చెప్పారని మంత్రి వివరించారు. 10 రోజుల్లో మరింత క్లారిటీ తీసుకుని షెడ్యూల్ తయారు చేయడం జరుగుతుందన్నారు. పోలవరం ఆర్ అండ్ ఆర్, భూసేకరణకు సంబంధించిన రూ.996 కోట్ల పెండింగ్ నిధులను విడుదల చేసేందుకు సీఎం ఆదేశాలు జారీ చేశారన్నారు. గత ప్రభుత్వ పాలనలో పోలవరం ప్రాజెక్టు 20 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందని మంత్రి వివరించారు. పోలవరం విషయంలో అంతర్రాష్ట్ర సమస్యలకు సంబంధించి చత్తీస్ ఘడ్, ఒడిశా రాష్ట్రాలతో చర్చలు జరపాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని కచ్చితంగా పోలవరం ఫలాలు రాయలసీమ, ఉత్తరాంధ్రలకు కూడా అందిస్తామన్నారు. రాయలసీమకు లైఫ్ లైన్ వంటి హంద్రీ-నీవా ప్రాజెక్టును గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.5 కూడా కేటాయించలేదని ఆరోపించారు. హంద్రీ-నీవాను పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు నీరందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, ఈ నెలలో పనులు చేపట్టేందుకు టెండర్లు పిలవడం జరుగుతుందన్నారు. హంద్రీ-నీవా ప్రధాన కాల్వ విస్తరణ, లైనింగ్ పనులు మొదలుపెడతామన్నారు.

# వీడిన ఉత్కంఠ..

బీజేపీ సీనియర్ నేత దేవేంద్ర ఫడణవీస్ గురువారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. బుధవారం జరిగిన బీజేపీ కోర్ కమిటీ సమావేశంలో మహారాష్ట్ర సీఎంగా ఫడణవీస్ పేరును ఖరారు చేశారు. అనంతరం ముంబయిలోని విధాన్ భవన్‌లో బీజేపీ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఈ భేటీలో ఫడణవీస్‌ను బీజేపీ ఎమ్మెల్యేలు తమ శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి కేంద్ర పరిశీలకులుగా కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాణీ హాజరయ్యారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో ఏక్?నాథ్ శిందే, దేవేంద్ర ఫడణవీస్, అజిత్ పవార్? భేటీ కానున్నారు. గర్నర్?ను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరనున్నారు. గురువారం ఆజాద్ మైదానంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా ఎన్?డీఏ కీలక నేతలు దీనికి హాజరుకానున్నారు. సీఎంగా ఫడణవీస్‌తో పాటు శివసేన నేత ఏక్‌నాథ్ శిందే , ఎన్?సీపీ నేత అజిత్ పవార్ ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణస్వీకారం చేస్తారని ప్రచారం జరుగుతోంది. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. రానున్న రోజుల్లో మనకు కొన్ని అనుకూల అంశాలతో పాటు ప్రతికూల అంశాలు కూడా ఉంటాయని దేవేంద్ర ఫడణవీస్ తెలిపారు. అయితే రాష్ట్ర, దేశ ప్రయోజనాల కోసం కలిసి పని చేసి అనుకున్న లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. మహారాష్ట్ర బీజేపీ శాసనసభా పక్ష నేతగా ఎన్నికైన తర్వాత ఫఢ్నవీస్? ఈ మేరకు పేర్కొన్నారు.

# వణికించిన భూకంపం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ కు 300కిలోమీటర్ల దూరంలోని మహరాష్ట్ర లాతూరులో సమీపంలో ఆసాలో 6.2 మాగ్నిట్యూడ్‌తో 1993 లో భారీ భూకంపం వచ్చింది. అప్పట్లో 8 వేల మందికిపైగా చనిపోయారు. గడచిన 30ఏళ్లలో హైదరాబాద్ సమీపంలో ఇదే అతిపెద్ద భూకంపం. 1993 సెప్టెంబర్ 30న తెల్లవారు జామున 3గంటల 55 నిమిషాలకు వచ్చిన భూకంపం చుట్టుపక్కల ప్రాంతాలను వణికించింది. ఇది గత 124 సంవత్సరాలలో హైదరాబాద్ సమీపంలో సంభవించిన అత్యంత బలమైన భూకంపం .గడచిన 31ఏళ్లలో వచ్చిన హైదరాబాద్ సమీపంలో వచ్చిన వాటిలో లాతూర్ భూకంపం అతిపెద్దది. ఇప్పటి వరకు వచ్చిన భూకంపాల తీవ్రత 5.0 లోపే ఉండేది. హైదరాబాద్ నుంచి 300కిలోమీటర్ల పరిధి తీసుకుంటే గడచిన 10ఏళ్లలో 12 భూకంపాలు 4 అంతకంటే ఎక్కువ తీవ్రత ఉన్నవి నమోదయ్యాయి. గడచిన 50ఏళ్లలో ఇవాళే తొలిసారిగా హైదరాబాద్ పరిధిలో 5 తీవ్రతకు మించి భూకంపం వచ్చింది. 2020 ఏప్రిల్ 24 ఆసిఫాబాద్‌లో 4.8తీవ్రతతో భూకంపం సంభవించింది. దాని తర్వాత మహారాష్ట్రకు చెందిన బాస్మత్‌లో 4.6 తీవ్రతో 2024 మార్చిలో భూకంపం సంభవించింది. 57 ఏళ్ల కిందట భద్రాచలంలో అతిపెద్ద భూకంపం వచ్చింది. ఏప్రిల్ 13, 1969 న రాత్రి 9గంటల ప్రాంతంలో వచ్చిన ఈ భూకంప కేంద్రాన్ని భద్రాచలానికి 14.2 కిలోమీటర్ల దూరంలో గుర్తించారు. అయితే 20 కిలోమీటర్ల లోతున రావడంతో ప్రభావం తక్కువగా ఉంది. 1969లో వచ్చిన భూకంపానికి సంబంధించి ప్రాణనష్టం జరిగినట్లుగా గుర్తించలేదు. హైదరాబాద్ మాత్రమే కాదు మొత్తం తెలంగాణ వ్యాప్తంగా తీసుకున్నా భూకంపాల తాకిడి ఎక్కువుగానే ఉంది. తెలంగాణలో, తెలంగాణకు 300కిలోమీటర్ల పరిధిలో గడచిన 10ఏళ్లలో 17 భూకంపాలు.. 4 కంటే ఎక్కువ తీవ్రతతో వచ్చాయి. ఇవాళ ములుగులో వచ్చిన భూకంపం 40కిలోమీటర్ల లోతులో రావడం వల్ల తీవ్రత అంతగా తెలియలేదు. ఇది గోదావరి వాయువ్య, ఆగ్నేయ ఫాల్ట్ లైన్స్ పరిధిలో జరిగిందని.. ఈ ప్రాంతంలో భూకంపాల తీవ్రత ఉంటుందని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మిలాజీ ఇవాల్టి రిపోర్టులో చెప్పింది. లాతూరు భూకంప కేంద్రం 6కిలోమీటర్ల లోతులో ఉండటం.. మాగ్నిట్యూడ్ కూడా ఎక్కువుగా ఉండటం వల్ల దాని ప్రభావం ఎక్కువుగా కనిపించింది. ఒక వేళ ఇదే తీవ్రతతో భూమి పై పొరల్లో వస్తే ఇక్కడ కూడా తీవ్రత హెచ్చుగానే ఉండే అవకాశం ఉంటుంది. కాగా భూకంపం... చాలా భయంకరమైన ప్రకృతి విపత్తు. ఇది వచ్చిందంటే చాలు సమస్తాన్ని తుడిచిపెట్టేస్తుంది. భూకంపం తీవ్రతను బట్టి ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవిస్తుంటాయి. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా ఈ విలయం వలన ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. ఎంతో ఆస్తి నష్టం జరిగింది. ఇక భూకంపం సంభవించిన ప్రాంతాలు కోలుకోవడానికి ఏళ్ల సమయం పడుతుంది. ప్రస్తుతం భూకంపం టర్కీ, సిరియా దేశాలను అతలాకుతలం చేసింది. ఈ రెండు దేశాల్లో ఈ విపత్తు కారణంగా ఇప్పటివరకు 4500 మంది మరణించారు. 14వేల మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య ఇంకా పెరగవచ్చనే అంచనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఆస్తి నష్టం ఎంతో ఇంకా అంచనా వేయలేదు. ఇప్పుడు ప్రపంచమంతా దీని గురించే మాట్లాడుకుంటోంది. ఈ క్రమంలో ఈ భూకంపాలు ఎలా వస్తాయో? దీనికి కారణాలేంటో తెలుసుకుందాం. భూమి లోపల అకస్మిక కదలికల కారణంగా భూకంపాలు సంభవిస్తుంటాయి. భూకంపం అనేది భూమి యొక్క క్రస్ట్‌లో అకస్మాత్తుగా విడుదలయ్యే స్ట్రెయిన్ ఎనర్జీ (ఒత్తిడి శక్తి). దీని ఫలితంగా భూమి లోపలి నుంచి బయటకు షేక్ చేసే తరంగాలు ఏర్పడతాయి. క్రస్ట్ లో ఏర్పడే ఒత్తిళ్లు చాలా వరకు రాతి పొర వరకు మాత్రమే వస్తాయి. రాతి పొర వాటిని పైకి రానీయకుండా చేస్తుంది. అయితే రాతి పొరను మించిపోయిన ఒత్తిడి వచ్చినప్పుడు... బలహీన ప్రాంత్మాన్ని టార్గెట్ చేస్తుంది. అప్పుడు భూకంపం ఏర్పడుతుంది. భూకంపం వచ్చినప్పుడు శక్తివంతమైన తరంగాలను విడుదల అవుతాయి. వీటిని సీస్మిక్ తరంగాలు అంటారు. రాయి విసిరితే నీటిలో అలలు ఏర్పడినట్లే... భూకంప తరంగాలు భూమి లోపల, ఉపరితలంపై ప్రయాణిస్తాయి. అందులో రకాలు ఉంటాయి. అన్ని తరంగాలు అన్ని ప్రాంతాల్లో ప్రయాణించలేవు. తెలుగు రాష్ట్రాల్లో బుధవారం ఉదయం భూ ప్రకంపనలు భయాందోళనలకు గురిచేశాయి. ములుగు కేంద్రంగా వచ్చిన ఈ భూకంపం ప్రభావంతో దాదాపు 225 కి.మీ. వ్యాసార్థంతో భూమి 5 సెకండ్ల దాకా కంపించింది. ఈ నేపథ్యంలో భూ ప్రకంపనలకు గల కారణాలపై ఎన్‌జీఆర్ఐ శాస్త్రవేత్తలు స్పందించారు. భూకంప తీవ్రత 6 వరకు ఎలాంటి ప్రమాదం లేదని ఎన్‌జీఆర్ఐ సైంటిస్ట్ డాక్టర్ శేఖర్ తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో భూ ప్రకంపనలు కామన్ అని చెప్పారు. మళ్లీ భూ ప్రకంపలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు.

**అందుకే వాటిని రెండుగా విభజించవచ్చు.**

1. బాడీ తరంగాలు 2. ఉపరితల తరంగాలు

బాడీ వేవ్స్ భూమి లోపలి నుంచి ప్రయాణిస్తాయి. అవి భూకంపం కేంద్రం వద్ద పుట్టి.. చాలా వేగంతో ట్రావెల్ చేస్తాయి. వీటిని పీ, ఎస్ తరంగాలుగా విభజిస్తారు.

ఉపరితల తరంగాలు భూకంపం ఏర్పడిన తర్వాత భూమి ఉపరితలంపై ప్రయాణించే తరంగాలు. భూకంపాల వల్ల జరిగే విధ్వంసానికి ప్రధానంగా ఈ వేవ్స్ కారణమవుతాయి.

పీ తరంగాలనే ప్రాథమిక తరంగాలు అని కూడా అంటారు. భూకంపం సంభవించినప్పుడు సీస్మోగ్రాఫ్‌లను తాకే మొదటి తరంగాలు కాబట్టి వీటికి ప్రాథమిక వేవ్స్ అంటారు. ఇవి స్ట్రెయిట్‌గా ట్రావెల్ చేస్తాయి.

ఎస్ తరంగాలను సెకండరీ వేవ్స్, షియర్ వేవ్స్ అని అంటారు. ఇవి సీస్మోగ్రాఫ్‌ను తాకిన రెండో తరంగాలు. అందుకే వీటికి సెకండరీ వేవ్స్ అని పిలుపుస్తారు. ఇవి అలలు మాదిరిగా ఘన పదార్థాల ద్వారా మాత్రమే ప్రయాణిస్తాయి.

# ఆరు నెలల్లోనే ప్రభుత్వంపై వ్యతిరేకత

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం ఏర్పాటైన ఆరు నెలల వ్యవధిలోనే ఇంత వ్యతిరేకత రావడం ఎప్పుడూ చూడలేదని చెప్పారు. సూపర్ సిక్స్ లేదు, సెవెన్ లేదని... కూటమి నేతలను ప్రజలు ఎక్కడికక్కడ ప్రశ్నించే పరిస్థితులు వచ్చాయని అన్నారు. తాడేపల్లిలో పార్టీ ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, జిల్లాల అధ్యక్షులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమైపోయాయని జగన్ అన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్ లో ఉందని... జనవరి వస్తే రూ. 2,800 కోట్లు పెండింగ్ అవుతుందని చెప్పారు. వసతి దీవెనకు రూ. 1,100 కోట్లు పెండింగ్ లో ఉందని అన్నారు. తొమ్మిది నెలలుగా ఆరోగ్యశ్రీ బకాయిలు ఉన్నాయని చెప్పారు. నాలుగు నెలలుగా 104, 108 ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదని అన్నారు. కరెంటు ఛార్జీలను బాదే పనులు మొదలయ్యాయని విమర్శించారు. వర్షాల దెబ్బకు రైతులు కుదేలవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉన్న రేటు కంటే డబుల్ రేట్ కి ఇసుక అమ్ముతున్నారని అన్నారు. మద్యం షాపులను చంద్రబాబు, ఆయన మనుషులు చేతిలోకి తీసుకున్నారని ఆరోపించారు. ఒక్కో బెల్టు షాపుకు రూ. 2 నుంచి 3 లక్షలకు వేలం పాట పెడుతున్నారని చెప్పారు. ప్రజల తరపున గళం విప్పాల్సిన సమయం వచ్చిందని... జిల్లాల అధ్యక్షులు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు.

# కేసీఆర్ మీద కోపంతో తెలంగాణ తల్లి రూపం మార్చొద్దు

అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. నాడు ఇందిరాగాంధీ ప్రతిష్ఠించిన భరతమాత రూపాన్ని వాజ్‌పేయీ అధికారంలోకి రాగానే మార్చలేదని గుర్తు చేశారు. 'దేశంలో ఎన్నో చోట్ల అధికార మార్పిడి జరిగింది. తెలుగుతల్లి విగ్రహ రూపం మారలేదు. కన్నడమాత విగ్రహం రూపు మారలేదు. కానీ, ఈ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కోపంతో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆ ప్రయత్నాన్ని విరమించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా. నాలుగేళ్ల తర్వాత రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టిన స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం. అధికారం ఉందని సాయుధ బలగాల నడుమ మీ నాటకాలు కొంతకాలం సాగుతాయి. కానీ, ఎల్లకాలం ఇదే పరిస్థితి ఉండదు.' అంటూ కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు. సింహాలు తమ గాథ చెప్పుకోకపోతే.. వేటగాళ్లు చెప్పే పిట్ట కథలే చరిత్రగా నిలిచిపోతాయనేది అక్షర సత్యమని కేటీఆర్ అన్నారు. 'యుద్ధంలో గెలిచిన వాడే పరాజితుల చరిత్రను చెరిపేసే ప్రయత్నం చేస్తుంటారు. ఇదే తెలంగాణలో జరుగుతుంది. కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహం గురించి సీఎంకు ఒక్క మాట రాదు. శ్వేతసౌధం లాంటి అంబేడ్కర్ సచివాలయం గురించి ఒక్క మాట రాదు. పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ గురించి ఒక్క మాట రాదు. ఈ పదేళ్లలో జరిగిన నిర్మాణాల గురించి సీఎంకు ఒక్క మాట రాదు. ఎందుకంటే పరాజితుల చరిత్రను చెరిపేయాలనే మూర?పు నాయకులు ఉన్నారు. ఈ సీఎం తెలంగాణ తల్లి విగ్రహాన్ని పేదరికానికి, సమస్యలకు చిహ్నంగా ప్రతిష్టించాలని అనుకుంటున్నారు. కేసీఆర్ చేసిన పోరాటాన్ని రూపుమాపుతా అంటున్నారు. ఇది ఆమోదయోగ్యం కాదు.' అని కేటీఆర్ అన్నారు. తమ పదేళ్ల పాలనలో బతుకమ్మ, బోనాల పండుగలను రాష్ట్ర పండుగలుగా జరుపుకొన్నామని కేటీఆర్ గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక మన చరిత్రను ఎలుగెత్తి చాటుకునే ప్రయత్నం చేశామని.. తాము పార్టీ నాయకుల పేర్లు పెట్టి ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించలేదని అన్నారు. తెలంగాణ చరిత్ర శాశ్వతంగా నిలవాలనే ప్రయత్నంతో.. కవులు, కళాకారులకు, సాహితీవేత్తలకు పెద్దపీట వేశామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులకు ఆయా ప్రాంతాల దేవుళ్ల పేర్లు పెట్టామన్నారు. కార్యక్షేత్రంలో ప్రతి రోజూ కాంగ్రెస్ ప్రభుత్వంతో పోరాడుతోన్న బీఆర్ఎస్ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.

# మేడారంలో ప్రకృతి ప్రకోపం

**లక్ష చెట్లు విరిగినా..95 రోజుల్లో భూకంపం**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** పచ్చని తాడ్వాయిపై ప్రకృతి కన్నెర్ర చేసినట్లు ఉంది. సుమారు లక్ష చెట్లు కూలిన .. 95 రోజుల్లోనే.. ఆ ప్రాంతం మళ్లీ ప్రకృతి ప్రకోపానికి గురైంది. ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీన వచ్చిన వర్షం, ఈదురుగాలులతో.. మేడారం అడవుల్లో సుమారు 85 వేల చెట్లు కూలాయి. దాంట్లో భారీ వృక్షాలు ఉన్నాయి. సుమారు 50 నుంచి వంద ఏండ్ల నాటి మహావృక్షాలు కూడా ఆ నాటి ప్రకృతి ప్రకోపానికి నేలరాలాయి. అయితే ఇవాళ ఆ ప్రాంతమే కేంద్రంగా భూకంపం సంభవించింది. ములుగు జిల్లాలోని మేడారం కేంద్రంగా 5.3 తీవ్రతతో భూమి కంపించింది. భూమిలో సుమారు 40 కిలోమీటర్ల లోతులో భూకంప తీవ్రత నమోదు అయ్యింది. తాడ్వాయి అడవుల్లో ఆగస్టు 31న జరిగిన ప్రకృతి బీభత్సం కారణంగా రూ.152.64 కోట్ల నష్టం వాటిల్లిందని అటవీ అధికారులు ఇటీవల అంచనా వేశారు. ఆ నాటి భారీ వర్షానికి బలమైన గాలులు తోడు కావడంతో తాడ్వాయి, ఏటూరునాగారం, గోవిందరావుపేట మండలాల్లోని అడవులకు తీవ్ర నష్టం కలిగింది. 332.02 హెక్టార్లలో 85,125 చెట్లు కూలిపోవడమో, విరిగిపోవడమో జరిగిందని అధికారులు డ్రోన్ ఫొటోలు, వీడియోల ద్వారా అంచనా వేశారు. ములుగు జిల్లాలో జరిగిన ప్రకృతి విపత్తుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెప్టెంబర్ 11వ తేదీన తన ట్విట్టర్ అకౌంట్‌లో ఓ వీడియోను పోస్టు చేశారు. సుమారు లక్షకుపైగా చెట్లు మేడారం అడవుల్లో కూలాయని, వాతావరణ మార్పులు, పర్యావరణ సమస్యలను పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని ఆ ట్వీట్‌లో ఆయన తెలిపారు. ప్రకృతి విపత్తులను అడ్డుకోవాలంటే కలిసికట్టుగా పర్యావరణ సంరక్షణ చేపట్టాలని ఆయన ఆ ట్వీట్‌లో కోరారు. గోదావరి నది సమీపంలో ఉన్న ఈ అటవీ ప్రాంతంపై ప్రకృతి ప్రభావం ఎలా ఉందో శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు.

## క్వాష్ పిటిషన్‌కు దాఖలు చేసిన హరీశ్‌రావు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని హరీశ్‌రావు పిటిషన్‌లో పేర్కొన్నారు. పంజాగుట్ట పీఎస్‌లో తనపై తప్పుడు కేసు నమోదు చేశారని హరీశ్‌రావు పేర్కొన్నారు. రాజకీయ దురుద్దేశంతో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారని ఆయన తెలిపారు. నా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్‌పై ముందుకు వెళ్లకుండా స్టే ఇవ్వాలని కోర్టును కోరారు. సిద్దిపేట కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా హరీశ్‌రావుపై కేసు నమోదైన సంగతి తెలిసిందే.

## వచ్చే ఏడాది నుంచి పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ప్రతి ఏడాది దీక్షా దివస్ సందర్భంగా నవంబర్ 29 నుంచి డిసెంబర్ 9 వరకు విస్తృతంగా సాహితీ కార్యక్రమాలు నిర్వహిస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ లిటరేచర్ ఫెస్టివల్‌ను హైదరాబాద్ సహా పాత జిల్లాల కేంద్రంగా నిర్వహిస్తాం. సాహిత్య కార్యక్రమాలు, పుస్తకావిష్కరణలు చేసుకుందామని కేటీఆర్ చెప్పారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ సాహితీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత సంస్కృతి, భాషపరంగా తెలంగాణ ఔన్నత్యాన్ని చెప్పుకునే విషయంలో కొంతమేర సఫలం అయ్యాం. బతుకమ్మ, బోనాల పండుగను రాష్ట్ర పండుగగా అధికారికంగా జరుపుకున్నాం. తెలంగాణ చరిత్రను, ఉద్యమకారులను సిలబస్‌లో పెట్టుకున్నాం. అదే మాదిరిగా యూనివర్సిటీలకు గొప్ప నాయకులు పేర్లు పెట్టుకున్నాం. పీవీ నరసింహారావు, ప్రొఫెసర్ జయశంకర్, కాళోజీ నారాయణరావు, కొండా లక్ష్మణ్ బాపూజీ లాంటి గొప్ప మేధావుల పేర్లు పెట్టుకున్నాం. కొత్త జిల్లాలకు కూడా ఉద్యమకారుల పేర్లు పెట్టుకున్నాం.. అలా తెలంగాణ చరిత్రను వెలుగెత్తే చాటే ప్రయత్నం చేశామని కేటీఆర్ తెలిపారు. ప్రపంచ తెలుగు మహాసభలు కేసీఆర్ నాయకత్వంలో మూడు రోజులు ఘనంగా నిర్వహించాం. రచయితలు, కవులను ఘనంగా సన్మానించుకున్నాం. సాంస్కృతిక సారథి పెట్టి రసమయి బాలకిషన్‌ను చైర్మన్‌గా నియమించి, 500 మంది కళాకారులకు ప్రభుత్వ కొలువులు ఇచ్చాం. ప్రాజెక్టులు కట్టుకుంటే.. ఆయా ప్రాంతంలో ఉండే దేవుళ్ల పేర్లు పెట్టుకున్నాం. కానీ మన పార్టీ నాయకుల పేర్లు పెట్టుకునే ప్రయత్నాలు జరగలేదు. మన డబ్బా మనమే కొట్టుకునే ప్రయత్నం జరగలేదు. ప్రాంతం శాశ్వతం.. అధికారం శాశ్వతం కాదు. తెలంగాణ శాశ్వతం కాబట్టి తెలంగాణ చరిత్ర శాశ్వతంగా గొప్పగా నిలవాలని ఈ ప్రయత్నం చేశాం. కేసీఆర్ పేర్ల మీద ఎలాంటి కార్యక్రమాలు చేయలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. కాళోజీ కళాక్షేత్రం వరంగల్‌లో కట్టినా.. ఇతర జిల్లాల్లో కాళోజీ కళాభారతి పేరిట నిర్మించాం. సాహితీవేత్తలకు, రచయితలకు పెద్దపీట వేశారు కేసీఆర్. గ్రంథాలయాలు కొత్తవి ఎన్నో ప్రారంభించుకున్నాం. ఇంకా జరగాలి అని తెలంగాణ సమాజం కోరుకుంటుంది అని కేటీఆర్ తెలిపారు.

## చెక్‌పోస్టులలో ఏసీబీ అధికారుల తనిఖీలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలోని పలు చెక్‌పోస్టుల్లో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. పలు చెక్‌పోస్టుల్లో 7 ఏసీబీ బృందాలు సోదాలు నిర్వహించాయి. లెక్కలు చూపని నగదును ఏసీబీ బృందాలు సీజ్ చేశాయి. విష్ణుపురం చెక్‌పోస్టులో రూ. 86,500, భోరజ్(ఆదిలాబాద్) చెక్‌పోస్టులో రూ. 62,500, అలంపూర్ చెక్‌పోస్టులో రూ. 29,200 సీజ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ చెక్‌పోస్టుల్లో అవినీతికి పాల్పడుతున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏసీబీ అధికారులు స్పష్టం చేశారు.

## రాష్ట్ర గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీగా దాన కిశోర్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీగా దాన కిశోర్ నియమితులయ్యారు. ఇప్పటివరకు ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న బుర్రా వెంకటేశం వీఆర్ఎస్ తీసుకోవడంతో ఖాళీ ఆయన స్థానంలో దాన కిశోర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా దాన కిశోర్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

వణికిన గద్దెలు

## 7.27 గంటలకు స్వల్పంగా కంపించిన భూమి

**ములుగు (క్రైమ్ మిర్రర్):** సమ్మక్క-సారక్క గద్దెలు వణికిపోయాయి. బుధవారం ఉదయం మేడారంలో ఆ తల్లులు గద్దెలపై ఉన్న ఇనుప గ్రిల్స్ కూడా ఊగిపోయాయి. ములుగు జిల్లాలో ఇవాళ ఉదయం 7.27 నిమిషాలకు భూమి కంపించిన విషయం తెలిసిందే. రిక్టర్ స్కేలుపై 5.3 తీవ్రతతో భూమి కంపించింది. సారక్క గద్దె వద్ద ఉన్న కెమెరాకు .. భూ ప్రకంపనలు చిక్కాయి. భూమి ప్రకంపించిన సమయంలో గద్దె వద్ద ముగ్గురు ఉన్నారు. ఓ వ్యక్తి గద్దె వద్ద కూర్చుని పూజ చేస్తుండగా, మరో వ్యక్తి అతని సమీపంలో నిలబడ్డారు. ఓ మహిళ కూడా ఆ గద్దె వద్దే ఉన్నది. భూమి కంపిస్తున్న సమయంలో.. ఆ ముగ్గురూ కొంత ఆందోళనకు గురయ్యారు. ఏం జరుగుతుందో వాళ్లకు అర్థం కాలేదు. కొద్ది సేపు అటూ ఇటూ చూశారు. తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో.. గద్దెల చుట్టు ఉన్న గ్రిల్స్ ఊగినట్లు సీసీకెమెరాల ద్వారా స్పష్టమైంది. కెమెరాలు వణికిపోవడంతో.. అక్కడ భూమి కంపించినట్లు అర్థమైంది.


## మా కార్యకర్తలు, నాయకులు పోరాటం స్ఫూర్తిదాయకం

**ప్రజా సమస్యల పరిష్కారంలో సింహాల్లా పోరాటం : కేటీఆర్**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకుల పోరాటం స్ఫూర్తిదాయకంగా ఉందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. కార్యక్షేత్రంలో ప్రతి రోజు కాంగ్రెస్ ప్రభుత్వంతో తలపడుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలకు, కేసులకు వెరవకుండా సింహాల్లా పోరాడుతున్న మా పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మరో నాలుగేండ్లు ఈ పోరాటాన్ని ఉధృతంగా ముందుకు తీసుకెళ్లాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు కొన్ని అబద్దాలు పదేపదే వల్లె వేస్తుంటే బాధ అనిపిస్తుంది. ఒక అబద్దాన్ని వందసార్లు చెప్తే నిజమైపోతదనే నానుడి ఏదైతే ఉందో దాన్ని అనుసరించుకుని ఇవాళ జోసెఫ్ గోబెల్స్‌ను ఆదర్శంగా తీసుకుని ఈ సీఎం, మంత్రివర్గం ప్రయత్నం చేస్తోంది. ప్రజలు, మీడియా దృష్టికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పుల గురించి తెలియజేయాలని ఈ సమావేశం నిర్వహించాం అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నిన్నటికి సంవత్సరం అయింది. బాక్సింగ్ క్రీడలో ఒక సామెత ఉంటది.. ఎంత గట్టిగా పంచ్ విసరగలిగామన్నది కాదు.. ఎంత గట్టిగా పంచ్‌ను విసిరినా తట్టుకుని తిరిగి నిలబడాలన్నది ముఖ్యం. ఇది క్రీడాకారుడికి పరీక్ష. ఆ విధంగా ఈ ఏడాది కాలంలో బీఆర్ఎస్ అనేక ఆటుపోట్లు ఎదుర్కొంది. అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి పాలైన, కేసీఆర్‌కు గాయమైనా.. కవితను అరెస్టు చేసి ఐదున్నర నెలలు జైల్లో పెట్టినా, పార్లమెంట్ ఎన్నికల్లో ఊహించని ఓటమి పాలైనా.. మా పార్టీ జెండా మీద గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరినా..



కేసులు పెట్టినా, అవమానాలకు గురి చేసినా తట్టుకుని నిలబడ్డాం. లగచర్లలో గిరిజన రైతుల పక్షానా నిలబడ్డాం. ప్రజలకు ఏ సమస్య వచ్చినా పోరుబాట పట్టామని కేటీఆర్ గుర్తు చేశారు. బుధవారం తెలంగాణ భవన్ జనతా గ్యారేజ్‌గా మారింది. హైడ్రా, మూసీ బాధితులతో పాటు పలువురు క్యూ కడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ బాధితులు తమ వేదనను చెప్పుకుంటున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఉండాలి.. తెలంగాణకు కేసీఆర్ శ్రీరామరక్ష అని వాలంటీర్లుగా పని చేస్తున్న వారికి, సోషల్ మీడియా సైనికులకు, ప్రతి రోజు కాంగ్రెస్‌తో తలపడుతున్న కార్యకర్తలకు, కేసులకు వెరవకుండా సింహాల్లా పోరాడుతున్న నాయకులకు ధన్యవాదాలు అని కేటీఆర్ తెలిపారు.



## మళ్లీ భూకంపం వచ్చే అవకాశం : నిపుణులు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలుగు రాష్ట్రాల్లో బుధవారం ఉదయం భూ ప్రకంపనలు భయాందోళనలకు గురిచేశాయి. ములుగు కేంద్రంగా వచ్చిన ఈ భూకంపం ప్రభావంతో దాదాపు 225 కి.మీ. వ్యాసార్థంతో భూమి 5 సెకండ్ల దాకా కంపించింది. ఈ నేపథ్యంలో భూ ప్రకంపనలకు గల కారణాలపై ఎన్‌జీఆర్ఐ శాస్త్రవేత్తలు స్పందించారు. భూకంప తీవ్రత 6 వరకు ఎలాంటి ప్రమాదం లేదని ఎన్‌జీఆర్ఐ సైంటిస్ట్ డాక్టర్ శేఖర్ తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో భూ ప్రకంపనలు కామన్ అని చెప్పారు. మళ్లీ భూ ప్రకంపలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. అయితే తమ అంచనా ప్రకారం భూ ప్రకంపనల తీవ్రత 6కు మించకపోవచ్చని అభిప్రాయపడ్డారు. 1969లో భద్రాచలంలో అత్యధికంగా 5.7 తీవ్రతతో నమోదైందని తెలిపారు. భూప్రకంపనలతో భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. కాగా, గోదావరి పరివాహక ప్రాంతంలో భూ ప్రకంపనలు వచ్చాయని ఎన్‌జీఆర్ఐ డైరెక్టర్ తెలిపారు. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలపైనే ఎక్కువ ప్రభావం ఉందని పేర్కొన్నారు. నది పరివాహక ప్రాంతాల నుంచి 300 కి.మీ.వరకు భూకంప ప్రభావం ఉంటుందని అన్నారు.


## మేడారంలో ప్రకృతి ప్రకోపం

**లక్ష చెట్లు విరిగినా..95 రోజుల్లో భూకంపం**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** పచ్చని తాడ్వాయిపై ప్రకృతి కన్నెర్ర చేసినట్లు ఉంది. సుమారు లక్ష చెట్లు కూలిన .. 95 రోజుల్లోనే.. ఆ ప్రాంతం మళ్లీ ప్రకృతి ప్రకోపానికి గురైంది. ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీన వచ్చిన వర్షం, ఈదురుగాలులతో.. మేడారం అడవుల్లో సుమారు 85 వేల చెట్లు కూలాయి. దాంట్లో భారీ వృక్షాలు ఉన్నాయి. సుమారు 50 నుంచి వంద ఏండ్ల నాటి మహావృక్షాలు కూడా ఆ నాటి ప్రకృతి ప్రకోపానికి నేలరాలాయి. అయితే ఇవాళ ఆ ప్రాంతమే కేంద్రంగా భూకంపం సంభవించింది. ములుగు జిల్లాలోని మేడారం కేంద్రంగా 5.3 తీవ్రతతో భూమి కంపించింది. భూమిలో సుమారు 40 కిలోమీటర్ల లోతులో భూకంప తీవ్రత నమోదు అయ్యింది. తాడ్వాయి అడవుల్లో ఆగస్టు 31న జరిగిన ప్రకృతి బీభత్సం కారణంగా రూ.152.64 కోట్ల నష్టం వాటిల్లిందని అటవీ అధికారులు ఇటీవల అంచనా వేశారు. ఆ నాటి భారీ వర్షానికి బలమైన గాలులు తోడు కావడంతో తాడ్వాయి, ఏటూరునాగారం, గోవిందరావుపేట మండలాల్లోని అడవులకు తీవ్ర నష్టం కలిగింది. 332.02 హెక్టార్లలో 85,125 చెట్లు కూలిపోవడమో, విరిగిపోవడమో జరిగిందని అధికారులు డ్రోన్ ఫొటోలు, వీడియోల ద్వారా అంచనా వేశారు. ములుగు జిల్లాలో జరిగిన ప్రకృతి విపత్తుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెప్టెంబర్ 11వ తేదీన తన ట్విట్టర్ అకౌంట్‌లో ఓ వీడియోను పోస్టు చేశారు. సుమారు లక్షకుపైగా




చెట్లు మేడారం అడవుల్లో కూలాయని, వాతావరణ మార్పులు, పర్యావరణ సమస్యలను పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని ఆ ట్వీట్‌లో ఆయన తెలిపారు. ప్రకృతి విపత్తులను అడ్డుకోవాలంటే కలిసికట్టుగా పర్యావరణ సంరక్షణ చేపట్టాలని ఆయన ఆ ట్వీట్‌లో కోరారు. గోదావరి నది సమీపంలో ఉన్న ఈ అటవీ ప్రాంతంపై ప్రకృతి ప్రభావం ఎలా ఉందో శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. నదీ పరివాహక ప్రాంతానికి సమీపంలోనే బొగ్గు గనులు కూడా ఉన్నాయి. దీంతో భూగర్భ నిపుణులు ఈ ప్రాంత సెసిమిక్ యాక్టివిటీపై లోతుగా అధ్యయనం చేయాల్సి ఉంటుందని అంచనా వేస్తున్నారు.

## బొటానికల్ గార్డెన్‌లో ఎకో టూరిజం ప్రాజెక్టు

**75 రకాల థీమ్ పార్కులు ఏర్పాటు**

**ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా పాలన %-% ప్రజా విజయోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ క్రమంలో బుధవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో కోట్ల విజయ భాస్కర్ రెడ్డి బొటానికల్ గార్డెన్‌లో పలు ఎకో టూరిజం ప్రాజెక్టులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. దీంతో పాటు బొటానికల్ థీమ్ పార్కులు, వర్చువల్ వైల్డ్ లైఫ్ సఫారీ, ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా ప్రకృతి అందాలు చెంతకు తెచ్చే అద్భుతమైన వృక్ష పరిచయ కేంద్రాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. అదే విధంగా అటవీ పర్యావరణహిత అభివృద్ధి కార్యాలయానికి శంకుస్థాపన చేశారు. ఎలక్ట్రికల్ వాహనంలో సందర్శించిన సీఎంలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా పాలన %-% ప్రజా విజయోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ క్రమంలో బుధవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో కోట్ల విజయ భాస్కర్ రెడ్డి బొటానికల్ గార్డెన్‌లో పలు ఎకో టూరిజం ప్రాజెక్టులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. దీంతో పాటు బొటానికల్ థీమ్ పార్కులు, వర్చువల్ వైల్డ్ లైఫ్ సఫారీ, ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా ప్రకృతి అందాలు చెంతకు తెచ్చే అద్భుతమైన వృక్ష పరిచయ కేంద్రాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. అదే విధంగా అటవీ పర్యావరణహిత అభివృద్ధి కార్యాలయానికి శంకుస్థాపన చేశారు. కొత్తగూడెం, పాల్వంచ డివిజనల్ మేనేజర్ ఆఫీస్ కాంప్లెక్స్, సత్తుపల్లి డివిజనల్ మేనేజర్ ఆఫీస్ కాంప్లెక్స్‌ను వర్చువల్‌గా సీఎం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, మేయర్ విజయలక్ష్మి, కోదండరెడ్డి పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. బొటానికల్ గార్డెన్ వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి కొండా సురేఖ, పలువురు ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. బొటానికల్ గార్డెన్‌ను సందర్శించేందుకు వచ్చిన పాఠశాల విద్యార్థులను సీఎం పలకరించి కరచాలనం చేశారు.దేశంలో తొలిసారిగా సందర్శకులు, విద్యార్థులను ఆకర్షించాలన్న లక్ష్యంతో ఏర్పాటైన పర్యావరణహిత వృక్ష పరిచయ క్షేత్రంలో 75 రకాల థీమ్ పార్కులు ఏర్పాటు చేశారు. ఈ వృక్ష పరిచయ క్షేత్రంలో సీతాకోక చిలుక వనం, బతుకమ్మ వనం, నౌక వనం, రంగు రంగుల ఆకుల వనం, సూచిక వనం థీమ్ పార్కులు ఆకట్టుకున్నాయి.

## నరేందర్‌రెడ్డి క్వాష్ పిటిషన్ కొట్టివేసిన హైకోర్టు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి క్వాష్ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. లగచర్ల దాడి ఘటనలో ఏ1గా ఉన్న పట్నం నరేందర్ రెడ్డి.. కొడంగల్ కోర్టు రిమాండ్ విధించడాన్ని సవాలు చేస్తూ హైకోర్టులో ఇటీవల పిటిషన్ వేశారు. లగచర్ల ఘటనలో తనపై నమోదైన కేసులను కొట్టివేయాలని కోరారు. పట్నం నరేందర్ రెడ్డి పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు దాన్ని తిరస్కరించింది. బెయిల్ పిటిషన్‌పై కింది కోర్టు విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది.



## ఎడిటోరియల్





# చట్టంతోనే సోషల్ మీడియా కట్టడి

**త**ర దేశాలతో పోల్చితే మనదేశంలో సోషల్ మీడియా చట్టాలు బలహీనంగా ఉన్నాయి. సామాజిక మాధ్యమాల పట్ల ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరించడం దీనికి ప్రధాన కారణం. ప్రత్యర్థులను దొంగ దెబ్బతీయడానికి స్వార్థపర రాజకీయ నాయకులకు సోషల్ మీడియా ఒక ఆయుధంగా

మారింది. విజ్ఞానాన్ని పంచుకోవడానికి, సమాచార చేరవేతకు, ప్రభుత్వమూ ప్రజల మధ్య సంధానానికీ ఎంతో ఉపయోగపడగలిగే సోషల్ మీడియాను కొందరు దుర్వినియోగం చేస్తున్నారు. ఫోటోలను, మాటలను మార్ఫ్ చేస్తూ లేనివి ఉన్నట్లుగా, ఉన్నవి లేనట్లుగా కల్పించడం చేస్తున్నారు. ఫోటోల మార్ఫింగ్, ఫోన్ ట్రాపింగ్‌ల కారణంగా వందల సంఖ్యలో కుటుంబాలు విచ్ఛిన్నం కావడమే గాక అనేకమంది మధ్యంతరంగా జీవితాలను ముగిస్తున్నారు. ఎలక్ట్రానిక్/ కంప్యూటర్ రంగంలో రోజురోజుకీ చోటు చేసుకొంటున్న మార్పులను ప్రజల కంటే ముందు మోసగాళ్ళూ, సంఘ విద్రోహులూ అందిపుచ్చుకుంటున్నారు. సాంకేతిక పరిజ్ఞానంపై పూర్తి స్థాయిలో అవగాహన లేకపోవడం వల్ల అమాయకులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాను అసాంఘిక కార్యకలాపాల కోసం వాడుతున్న సంస్థలను, వ్యక్తులను నియంత్రించేందుకు ప్రభుత్వ కఠిన వ్యవహార శైలి మాత్రమే సరిపోదు. పటిష్టమైన చట్టాలను కూడా రూపొందించాలి. అమెరికాలో ఫెడరల్ ట్రేడ్ కమిషన్ (ఎఫ్‌టిసి) పేరిట సోషల్ మీడియాలో వచ్చే మోసపూరిత వ్యాపార ప్రకటనలు, పిల్లలను ఏమార్చే ప్రకటలను నివారించడానికి నిర్దిష్టమైన గైడ్‌లైన్స్ ఉన్నాయి. సెక్షన్ 230 ప్రకారం సోషల్ మీడియాలో తప్పుడు, మోసపూరిత సమాచారాన్ని చేరవేసేవారిపై కఠిన చర్యలు తీసుకొనే అవకాశం అక్కడ ఉంది. ఇదే చట్టాన్ని సవరించడం ద్వారా ద్వేషపూరిత ప్రసంగాలను, మాటలను ప్రచారం చేయకుండా నిషేధించారు. యూరోప్ దేశాలలో అయితే సమాచారాన్ని దొంగిలించినా, దుర్వినియోగం చేసినా భారీ మొత్తంలో జరిమానాలు విధించే విధంగా చట్టం రూపొందించారు. అసాంఘిక అంశాలు, ఉద్రిక్తతలు రెచ్చకొట్టే ప్రసంగాలు, చట్టసమ్మతంకాని సమాచారాలను ప్రచారం చేయకుండా ఉండటం కోసం ప్రత్యేకంగా 'డిజిటల్ సర్వీస్ ఆక్ట్'ను రూపొందించారు. అదే విధంగా అభ్యంతరకరమైన మాటలు, అబద్ధపు మాటలు, ప్రసంగాలు 24 గంటల్లోనే సోషల్ మీడియా నుంచి తొలగించడానికి వీలుగా 'ఈయు హేట్ స్పీచ్ కోడ్'ను రూపొందించారు. జర్మనీలో అభ్యంతరకరమైన, అబద్ధపు మాటలు, ప్రసంగాలు 24 గంటల్లోనే సోషల్ మీడియా నుంచి తొలగించని పక్షంలో పెద్ద మొత్తంలో జరిమానా విధించే విధంగా 'నెట్‌వర్క్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆక్ట్'ను రూపొందించారు. ఆస్ట్రేలియాలో సోషల్ మీడియాను నియంత్రించడానికి 'ఆన్‌లైన్ సేఫ్టీ ఆక్ట్' అమల్లోకి తెచ్చారు. అదేవిధంగా చైనా, సింగపూర్‌లలో కూడా సోషల్ మీడియా నియంత్రణకు పటిష్టమైన చట్టాలు అమలవుతున్నాయి. ఆయా దేశాలలో ఫేస్‌బుక్, ట్విట్టర్, యూట్యూబ్ వంటి సంస్థలన్నీ పైన తెలిపిన చట్టాలకు లోబడే సేవలందిస్తున్నాయి. న దేశంలో ప్రస్తుతం అమలులో ఉన్న సోషల్ మీడియా చట్టాలు చాలా బలహీనంగా ఉన్నాయి. భారతదేశంలో సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి 2021లో ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ (ఇంటర్మీడియటరీ గైడ్‌లైన్స్ అండ్ డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) రూల్స్ ఒక చట్టం రూపొందించారు. ఈ చట్టం ప్రకారం ఆన్‌లైన్‌లో అసాంఘీక అంశాలు, ఉద్రిక్తతలు రెచ్చగొట్టే ప్రసంగాలు, చట్టసమ్మతం కాని సమాచారాలను నియంత్రించాల్సి ఉంది. అయితే ఇందుకు అవసరమైన నిపుణులను, ఇతర సిబ్బందిని ప్రభుత్వాలు తగినంతగా నియమించలేదు. ఈ కారణంగా సోషల్ మీడియా దారుణంగా దుర్వినియోగం అవుతోంది. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఓట్ల సంపాదన, అధికారమే పరమావధిగా చేయకూడని ప్రచారమంతా చేస్తున్నారు. సోషల్ మీడియా ఉచితంగా లభించే వేదిక కావడం వల్ల మరింతగా రెచ్చిపోతున్నారు. ఎవరికి వారు ప్రచారం చేసుకొనే సమయంలో తమ గురించి తాము ఎంత గొప్పగా ప్రచారం చేసుకున్నప్పటికీ ఇబ్బంది లేదు, కానీ ఎదుటి వ్యక్తుల వ్యక్తిత్వాన్ని హననం చేసే విధంగా కామెంట్ చేయడం జీవితాలను అతలాకుతలం చేస్తోంది. ఎన్నికలలో విజయం సాధించడానికి కొన్ని సంస్థలు రాజకీయ పార్టీలకు ఇచ్చే సూచనలు నీచంగా ఉంటున్నాయి. సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం చట్టాలు చేసుకోవడమే కాకుండా దేశం మొత్తంగా అమలయ్యే విధంగా

ఒక నియంత్రణ చట్టాన్ని రూపొందించాలి. ఈ మేరకు మేధావులు, సాంకేతిక నిపుణుల సహకారం తీసుకోవాలి. ఇదే సమయంలో సోషల్ మీడియా నియంత్రణకు చాలీచాలని స్థానిక పోలీసులతో కాకుండా నైపుణ్యం కలిగినవారితో ప్రత్యేకంగా పోలీసింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం చట్టాలు చేసుకోవడమే కాకుండా దేశం మొత్తంగా అమలయ్యే విధంగా ఒక నియంత్రణ చట్టాన్ని రూపొందించాలి.

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం చేస్తున్న కసరత్తు పూర్తయింది. వచ్చే ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు రేవంత్ సర్కార్ ముహూర్తం నిర్ణయించినట్టు పక్కా సమాచారం. అంతా అనుకున్నట్టు జరిగితే జనవరి రెండో వారంలో షెడ్యూల్ విడుదలవుతుంది. సంక్రాంతి తర్వాత నోటిఫికేషన్ ఇచ్చి, మూడు దశల్లో ఎన్నికలు పూర్తిచేస్తారు. దాంతో ప్రధాన పార్టీలు రెండు నెలల్లో జరిగే స్థానిక సమరానికి సిద్ధమవుతున్నాయి.




# తెలంగాణలో ప్రధాన పార్టీలకు పంచాయతీ పరీక్ష

రాష్ట్రం లోని మూడు ప్రధాన పార్టీలకు ఈ ఎన్నికలు అగ్నిపరీక్ష. నగారా మోగగానే అవి మళ్లీ ప్రజల్లోకి వెళ్లబోతున్నాయి. నిరుడు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈ ఏడాది జరిగిన లోకసభ ఎన్నికల్లో బీజేపీ ఊహించని ఫలితాలు సాధించగా..భారత రాష్ట్ర సమితి మాత్రం చావు దెబ్బతిన్నది. ప్రస్తుతం బీఆర్‌ఎస్ ఉనికి కోసం పోరాడుతోంది. తన బలాన్ని తిరిగి కూడగట్టుకునే అవకాశం స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా కలుగుతోంది. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటిన బీఆర్‌ఎస్ పట్టు నిలబెట్టుకో వాలన్న పట్టుదలతో ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో అర్బన్‌లో సత్తాచాటిన గులాబీ పార్టీ.. గ్రామీణప్రాంతాల్లోనూ తమ బలం తగ్గలేదని నిరూపించుకునేందుకు ఇది గొప్ప అవకాశం. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి భారాన్ని స్థానిక సంస్థల్లో దించుకోవాలన్న వ్యూహంతో ఉంది బీఆర్‌ఎస్. ఇక పాలక కాంగ్రెస్ స్థానిక సంస్థల్లోనూ సత్తా చాటాలనుకుంటోంది. రుణమాఫీ కార్యక్రమంతో పాటు సంక్షేమ పథకాలు, ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు కలిసొస్తాయన్న ధీమాతో ఉంది. అధికారంలోకి రాగానే స్థానికసంస్థల్లో పట్టుకోసం ప్రయత్నిస్తున్న కాంగ్రెస్.. వచ్చే ఎన్నికలను సవాల్‌గా భావిస్తోంది. ఇవి రేవంత్‌రెడ్డి ఏడాది పాలనకు రెఫరెండం లా మారబోతున్నాయి. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బలం పుంజుకున్న బీజేపీకి కూడా స్థానికసంస్థలు సవాలుగా మారబోతున్నాయి. క్షేత్రస్థాయిలోనూ బలం ఉందని నిరూపించుకోవాలంటే స్థానిక సంస్థల్లో కూడా సత్తా చాటాల్సి ఉంటుంది. ఒకరికిద్దరు కేంద్రమంత్రు లున్నా పార్టీ రాష్ట్ర సారథిపై నాయకత్వం ఎటూ తేల్చుకోలేకపోతోంది. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ మొదలుకావటంతో త్వరగా కొత్త అధ్యక్షుడెవరో తేలిస్తే ఎన్నికలకు సిద్ధంకావచ్చంటోంది ఆ పార్టీ కేడర్. మొత్తానికి తొమ్మిదినెలల గ్యాప్ తర్వాత మళ్లీ తెలంగాణలో ఎన్నికల హడావుడి మొదలుకాబోతోంది. గల్లీదాకా పార్టీజెండా ఎగిరే ఎన్నికలు కావటంతో మూడు ప్రధానపార్టీలకూ అత్యంత కీలకం కాబోతున్నాయి. ప్రస్తుతం, ప్రత్యేక అధికారులు గ్రామ పాలనను చూస్తున్నారు. దాంతో కేంద్ర ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోయాయి. కులగణన తర్వాత లోకల్ బాడీల్లో బీసీల రిజర్వేషన్లు పెంచి పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు హామీ ఇచ్చింది. దాని ప్రకారం కులగణన ప్రక్రియలో భాగంగా సర్వేను దాదాపు పూర్తి చేసింది. బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ డెడికేటెడ్ కమిషన్ ను నియమించగా.. జిల్లాల్లో పర్యటించి అభిప్రాయాలు సేకరిస్తోంది. ఈ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసి బీఆర్‌ఎస్, బీజేపీని క్షేత్ర స్థాయిలో ఖతం చేయాలన్న వ్యూహంతో సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా సాధ్యమైనన్ని ఎక్కువ స్కీమ్స్ ను అమలు చేయాలని ఆయన భావిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా రైతు భరోసా సాయం, పెన్షన్లను పెంచాలని భావిస్తున్నట్లు సమాచారం. మరో వైపు మహిళలకు నెలకు రూ.2500 అందించే స్కీమ్ ను సైతం అమలు చేయాలని రేవంత్ సర్కార్ డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఇందుకోసం నిధుల సమీకరణ, గైడ్ లైన్స్ రూపకల్పనపై అధికారులు ఫోకస్ పెట్టినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ పథకాల లబ్దిదారుల ఓట్లలో స్థానిక సంస్థలపై కాంగ్రెస్ జెండా ఎగర వేయాలన్నది ప్రభుత్వ ఎ÷-లాన్ గా తెలుస్తోంది. రాష్ట్రంలో 32 జిల్లాలు, 538 మండలాల పరిధిలో 12,867 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఆయా పంచాయతీల్లో మూడు విడతలుగా ఎన్నికలు జరిపేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,67,33,584 ఓటర్లు ఉండగా.. అందులో పురుష ఓటర్లు 82,04,518 మంది, మహిళా ఓటర్లు 85,28,573 మంది, ట్రాన్స్ జెండర్స్ ఓటర్లు 493 మంది ఉన్నారు. ఒక దశలో నాలుగు వేల పంచాయతీల చొప్పున మూడు దశల్లో ఎన్నికలు పూర్తి చేయాలనుకుంటున్నట్లు తెలుస్తున్నది. ప్రభుత్వం నుంచి ప్రకటన వెలువడినా పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది.

# అంతరిక్ష రంగంలోనూ స్టార్టప్‌లదే జోరు

### ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్ వెల్లడి


న్యూఢిల్లీ: భారతదేశంలో అంతరిక్ష కార్యకలాపాలను ప్రోత్సహించడంలో ప్రైవేట్ రంగం, స్టార్టప్‌లు కీలక పాత్ర పోషిస్తాయని ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్ అన్నారు. వారి సహకారంతో గ్లోబల్ మార్కెట్‌లో దేశం మరింత వాటాను పొందగలదని ఆయన అభిప్రాయపడ్డారు. గ్లోబల్ మార్కెట్‌లో మరింత వాటాను కైవసం చేసుకునేందుకు భారత్ తన అంతరిక్ష కార్యకలాపాలను పెంచుకోవాలని చూస్తోంది. శుక్రవారం(నవంబర్ 29) కేరళ స్టార్టప్ మిషన్ నిర్వహించిన దేశ ఫ్లాగ్‌షిప్ స్టార్టప్ ఫెస్టివల్ హడిల్ గ్లోబల్ 2024లో 'ఇస్రో విజన్ భారత స్పేస్ టెక్ కంపెనీల పెరుగుదల' అనే అంశంపై ఆయన కీలక ఉపన్యాసం చేశారు. తిరువనంతపురంలో కేరళ స్టార్టప్ మిషన్ కార్యక్రమం 'హడిల్ గ్లోబల్ 2024'లో 'ఇస్రో విజన్ భారతదేశంలో అంతరిక్ష సాంకేతిక సంస్థల పెరుగుదల'పై ఎస్ సోమనాథ్ మాట్లాడుతూ, అంతరిక్ష శక్తిగా గుర్తించబడినప్పటికీ, ప్రపంచ వ్యాపారంలో భారతదేశం వాటా కేవలం రెండు మాత్రమే. శాతం అంటే 386 బిలియన్ %ఖూ% డాలర్లు. 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు, 2047 నాటికి 1,500 బిలియన్ డాలర్లకు పెంచాలని భారత్ యోచిస్తోందన్నారు. ప్రైవేట్ రంగానికి వాణిజ్య కార్యకలాపాలకు ఉన్న అవకాశాలను సూచిస్తూ, భారతదేశంలో కేవలం 15 కార్యాచరణ అంతరిక్ష ఉపగ్రహాలు మాత్రమే ఉన్నాయని, ఇది చాలా తక్కువ అని సోమనాథ్ అన్నారు. అంతరిక్ష సాంకేతికతలో భారత్‌కు ఉన్న నైపుణ్యం, పెరుగుతున్న ఉపగ్రహాల తయారీ కంపెనీల దృష్ట్యా కనీసం 500 ఉపగ్రహాలను అంతరిక్షంలో ఉంచగల సామర్థ్యం మన దేశానికి ఉందని సోమనాథ్ తెలిపారు. "ప్రస్తుత మార్కెట్‌లో అనేక ప్రైవేట్ సంస్థలు అభివృద్ధి చెందుతున్నాయి. ఇవి ఉపగ్రహాలను తయారు చేసి వాటిని కక్ష్యలో ఉంచగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ప్రైవేట్ 'లాంచ్‌ప్యాడ్‌లు' కూడా నిర్మిస్తున్నాయి. 2014లో అంతరిక్ష సంబంధిత స్టార్టప్‌లు ఒక్కటే ఉండగా, 2024 నాటికి ఈ సంఖ్య 250కి పైగా పెరిగింది. 2023లోనే స్పేస్ స్టార్టప్ విభాగంలో రూ.1,000 కోట్ల పెట్టుబడులు వచ్చాయని సోమనాథ్ తెలిపారు. పెద్ద కంపెనీలు ఇప్పుడు అంతరిక్ష రంగానికి చురుకుగా సహకరిస్తున్నాయని సోమనాథ్ %ఖూఖవీ విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఏమిటీ ఫెంగల్? ఎందుకు ఈ అలజడి?

**త**పాను పేరు చెబితే వణికిపోతాం. తాజాగా బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుఫాను విధ్వంసం సృష్టించడానికి సిద్ధమైంది. శనివారం పుదుచ్చేరిలోని కారైకల్, తమిళనాడులోని మహాబలిపురం తీరాన్ని తాకనుంది. దీని ప్రభావంతో గంటకు 100 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వెదర్ రిపోర్ట్ అధికారులు వెల్లడించారు. పుదుచ్చేరి తీరాన్ని తాకిన తర్వాత దీని వల్ల 7 రాష్ట్రాల్లో( వినాశనం కలగవచ్చు. ఈ క్రమంలో కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, అండమాన్ నికోబార్ దీవుల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు. దీంతో

పాఠశాలలు, స్కూళ్లను మూసివేశారు. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని సూచనలు జారీ చేశారు.

ఈ తుపాను నేపథ్యంలో ఆయా రాష్ట్రాలకు



వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని సూచించింది. శనివారం తమిళనాడు, పుదుచ్చేరిలో పాఠశాలలు, కళాశాలలు బంద్ చేశారు. వర్షాకాలం ముగిసిన తర్వాత భారతదేశాన్ని ప్రభావితం చేసే రెండవ తుఫాను ఇది

కావడం విశేషం. అంతకుముందు అక్టోబర్ చివరి రోజుల్లో తుపాను దానా వచ్చింది. ఇది ఒడిశా, మహారాష్ట్రలో విధ్వంసం సృష్టించింది. ఇప్పుడు నవంబర్ నెలలో ఫెంగల్ తుఫాను విధ్వంసం సృష్టించడానికి సిద్ధంగా ఉంది. దీని కారణంగా ప్రస్తుతం మొత్తం 7 రాష్ట్రాలు హై అలర్ట్‌లో ఉన్నాయి. దీంతో తమిళనాడు, పుదుచ్చేరి ప్రభుత్వాలు సహాయ శిబిరాలు ఏర్పాటు చేశాయి. చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్పట్టు జిల్లాల్లో పాఠశాలలు, కళాశాలలు మూసివేశారు. ఈ నగరాల్లో ఎలాంటి పరీక్షలు లేదా కోచింగ్ తరగతులు ఉండవు. తమిళనాడు ప్రభుత్వం నవంబర్ 30

మధ్యాహ్నం నుంచి ఈస్ట్ కోస్ట్ రోడ్ , పాత మహాబలిపురం రోడ్ సహా ప్రధాన రహదారులపై ప్రజా రవాణా సేవలను నిలిపివేసింది. బీచ్‌కి దగ్గరగా వెళ్లే రహదారులు తాత్కాలికంగా మూసివేయ బడతాయి.్ట ÷ంగల్ తుపాను సంభవించిన నేపథ్యంలో ప్రజలు ఎలాంటి ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు వీలుగా నవంబర్ 30న తమ ఉద్యోగులను ఇంటి నుంచి పని చేసేందుకు అనుమతించాలని ఐటీ కంపెనీలకు ప్రభుత్వం సూచించింది. తమిళనాడు రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ రాష్ట్రవ్యాప్తంగా 2,229 సహాయ శిబిరాలను ఏర్పాటు చేసింది. తిరువారూరు, నాగపట్నం జిల్లాల్లో ఇప్పటి వరకు 164 కుటుంబాలకు చెందిన 471 మందిని సహాయక కేంద్రాల్లో ఉంచారు. చెన్నై, కడలూరు, మైలదుత్తురైలలో వరదలు వచ్చే అవకాశం ఉన్నందున స్థానిక అధికారులు మోటార్ పంపులు, జనరేటర్లు, పడవలతో సహా అవసరమైన పరికరాలను కూడా మోహరించారు. ఫెంగల్ ప్రభావంతో తమిళనాడుతో పాటు ఏపీలో గ్రేటర్ రాయలసీమ పరిధిలోకి వచ్చే నెల్లూరు, చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు కురవబోతున్నాయి. ఈ మేరకు అధికారులు ఫ్లాష్ ఫ్లడ్స్ రెడ్ అలర్ట్ జారీ చేశారు. !

# ములుగు జిల్లాలో భూప్రకంపనలు..


## తీవ్రత 5.0 రిక్టర్ స్కేలుగా నమోదు


## మేడారం కేంద్రంగా భూకంపం నమోదు

## ప్రకృతి ముందే హెచ్చరించిందా..?

## జిల్లా ప్రజల్లో ఆందోళన

## మళ్ళీ వచ్చే ఛాన్స్ ఉందా..?




Seismological Observatory 04 December 2024

The details of the Earthquake were Recorded by CSIR-NGRI Seismic stations.

| | | |
|---|---|---|
| Date | : | 04 December 2024 |
| Origin Time | : | 01:57:1.0 (UTC) 07:27:1.0(IST) |
| Location | : | 18.314N 80.207E |
| Magnitude | : | 5.0$M_L$ |
| Location | : | Near Medaram, Mulugu district, Telangana |

**క్రైమ్ మిర్రర్, ములుగు(ప్రతినిధి):** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పలుచోట్ల భూ ప్రకంపనలు వచ్చాయి. భూ ప్రకంపనలతో తెలుగు రాష్ట్రాలు ఉలిక్కిపడ్డాయి. కొన్ని సెకన్ల పాటు భూమి కంపించటంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. బుధవారం ఉదయం 7 గంటల తర్వాత కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో ప్రజలు గందరగోళానికి గురయ్యారు. కొన్ని క్షణాల పాటు ఏం జరుగుతుందో కూడా అర్థం కాలేదు. చాలా మంది ప్రజలు ఇళ్ల నుంచి బయటికి బయటకు పరుగులు తీశారు. ములుగు జిల్లా మేడారం సమీపం కేంద్రంగా భూకంపం నమోదైంది.




### ములుగులో భూకంపం

ఇక ములుగు జిల్లా మేడారం సమీపంలో భూకంపం వచ్చింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.0గా నమోదైంది. ఈ ప్రభావంతో ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు పలు ప్రాంతాల్లో భూమి కంపించినట్లు అయింది. భూకంప కేంద్రం నుంచి 225 కి.మీ పరిధిలో ప్రకంపనల ప్రభావం కనిపించిందని హైదరాబాద్‌లోని శాస్త్రవేత్తలు విశ్లేషించారు. తెలంగాణలోని ములుగు జిల్లాలోని మేడారం సమీపంలో భూకంప తీవ్రత 05.0గా నమోదైంది. దీంతో కొన్ని సెకన్ల వ్యవధి పాటు భూమి కంపించింది. ఈ స్థాయి భూకంపం 1969లో భద్రాచలంలో వచ్చింది. ఆ తర్వాత రావటం ఇదే తొలిసారి అని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో (ములుగు) తాజాగా భూకంపం ఏర్పడటానికి శాస్త్రవేత్తలు పలు కారణాలు చెబుతున్నారు. నదీ పరివాహక ప్రాంతంలో భూ ప్రకంపనలు వచ్చే అవకాశం ఉంటుందని.. భూమి లోపల పగుళ్లు ఏర్పడుతుంటాయని అంటున్నారు. భూమి లోపల పొరల్లో జరిగే కొన్ని సర్దుబాటు కారణాలతో భూకంపాలు వస్తుంటాయని శాస్త్రవేతలు చెబుతున్నారు. గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితి ఉందని విశ్లేషిస్తున్నారు. భూకంపాల విషయంలో తెలంగాణ ప్రాంతం సేఫ్ జోన్ లో ఉన్నప్పటికీ.. నది పరివాహక ప్రాంతాలు, బొగ్గు గనులు ఉండే ఏరియాల్లో మాత్రం ఈ పరిస్థితి ఉండదని శాస్త్రవేతలు చెబుతున్నారు. భూపాలపల్లితో పాటు ములుగు ప్రాంతంలో గనుల తవ్వకాలు ఎక్కువగా జరుగుతుంటాయి. ఈ పరిస్థితులు కూడా భూకంప తరంగాలు వేగంగా వ్యాపించేందుకు అనుకూల పరిస్థితులు ఉంటాయి. భూమి లోపల చాలా కఠినమైన పొరలతో పాటు చిన్న పొరలు కూడా ఉంటాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అవి ఒకదానికొకటి కదులుతూ ఉంటాయి. ఈ కదలిక కారణంగానే నష్టం వాటిల్లుతుందని విశ్లేషిస్తున్నారు. భూప్రకంపనలు నమోదు చేసే సాధనాన్ని 'సిస్మోగ్రాఫ్' అంటారు. ఇక భారత్ లో చూస్తే నాలుగు సిస్మోక్ జోన్లు ఉంటాయి. ఇందులో తెలంగాణలో జోన్ 2లో ఉంది. ఈ జోన్ లో ఉండే ప్రాంతాలకు అత్యల్ప భూకంపాలకు అవకాశం ఉంటుంది.

### సెప్టెంబర్ లో ముందే హెచ్చరించిందా..?

మేడారంలో సెప్టెంబర్ 4న లక్ష వృక్షాలు కూలిపోయాయి. సరిగ్గా నాలుగు నెలల తర్వాత ఇప్పుడు అదే ప్రాంతంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. మేడారం అడవుల్లో మూడు నెలల క్రితం టోర్నడోలతో దాదాపు 2 లక్షల పైచిలుకు చెట్లు నేలకూలాయి. గంటకు 120 కి.మీ.లకు పైగా వేగంగా వచ్చిన సుడిగాలులు 500 ఎకరాల అడవిని పెకిలించి వేశాయి. మేడారం అడవుల్లోని ఈ వైపరీత్యంపై నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ అధికారుల బృందం విచారణ చేపట్టి ఇదే విషయాన్ని ధ్రువీకరించింది. 2018 జనవరి 22న కూడా మేడారం చిలకలగుట్టలో ఇలాంటి టోర్నడోనే వచ్చింది. తాజాగా ఇదే ప్రాంతంలో భూకంప కేంద్రం గుర్తించడం గమనార్హం. ములుగులోనే ఇలాంటి వైపరీత్యాలు వరుసగా జరుగుతుండటంపై ఆందోళన వ్యక్తమవుతోంది.

### గోదావరి పరివాహక ప్రాంతాల్లో తీవ్రత..

భూ ప్రకంపనలు ముఖ్యంగా గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో అధిక ప్రభావం చూపాయి. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో భూ ప్రకంపనల ప్రభావం స్పష్టం కనిపించాయి. ఇటు హైదరాబాద్ నగరం, మెదక్, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో పలుచోట్ల భూ ప్రకంపనలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాయి. పలు చోట్ల ఇంటి పైకప్పులు, గోడలు బీటలువచ్చాయి. పలు ఉమ్మడి మహబూబ్ నగర్, నల్లగొండ జిల్లాలో ప్రకంపనల ప్రభావం కనపడలేదు.

### గత 20 ఏళ్లలో ఇదే తొలిసారి: ఎంజీఆరో అధికారి డాక్టర్ శేఖర్

తెలుగు రాష్ట్రాల్లో డిసెంబర్ 4 బుధవారం పలు జిల్లాల్లో భూకంపం కలకలం రేపిన సంగతి తెలిసిందే.. హైదరాబాద్ తో పాటు తెలంగాణలోని పలు చోట్ల రెండు నుంచి ఐదు సెకన్ల పాటు భూమి కంపించింది. ములుగు జిల్లా మేడారం కేంద్రంగా భూకంపం వచ్చింది. రిక్టర్ స్కేలుపై తీవ్రత 5.2గా నమోదయ్యింది. ఇలాంటి భూకంపం రావడం తెలంగాణలో గత 20 ఏళ్లలో ఇదే తొలిసారని అధికారులు చెబుతున్నారు. అయితే తెలంగాణలో భూ ప్రకంపనలు రావడంపై ఎంజీఆరో అధికారి డాక్టర్ శేఖర్ స్పందించారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఈ భూ ప్రకంపనలు వచ్చాయని చెప్పారు. ములుగు ప్రాంతంలో ఈ భూకంపం స్టార్ట్ అయింది.. డిసెంబర్ 4న ఉదయం 7:20కు ఈ భూకంపం వచ్చింది. దీని ప్రభావం ఎక్కువగా ములుగు, భద్రాచలం, కొత్తగూడెం జిల్లాలలో చూపించింది. గోదావరి పరివాహక ప్రాంతాల్లో సహజంగా రిక్టర్ స్కేలు పై 6 గా ఉంటుంది అని వెల్లడించారు. సహజంగా నది పర్వహక ప్రాంతాల్లో వచ్చినప్పుడు సుమారు 300 కిలోమీటర్ల దూరంలో దీని ప్రభావం ఉంటుంది. అందువల్లనే హైదరాబాదులో పలుచోట్ల భూమి కనిపించింది. ఇది గోదావరి ములుగు ప్రాంతంలో మొదలై స్వల్పంగా కృష్ణ నదిలో భూకంపం వచ్చింది. మళ్లీ భూ ప్రకంపనలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. 1969 లో భద్రాచలంలో అత్యధికంగా 5.7 రిక్టర్ స్కేలుపై భూకంపం వచ్చింది. ప్రజలు ఎవరు భయాందోళనకు గురి కావొద్దు. పగుళ్లు ఉన్నటువంటి బిల్డింగ్స్ పాత బిల్డింగ్స్ లలో ఉండకపోవడం మంచిదని ఎంజీఆర్ఎ అధికారి డా.శేఖర్ తెలిపారు.

### మళ్ళీ వచ్చే అవకాశం..

తెలుగు రాష్ట్రాల్లో కొన్ని వారాల్లో మరోసారి భూప్రకంపనలకు అవకాశం ఉందని ఎన్ జి ఆర్ ఐ శాస్త్రవేత్త డా. శేఖర్ అంచనా వేశారు. అయితే ప్రస్తుతంతో పోలిస్తే తక్కువ తీవ్రతతో ఈ ప్రకంపనలు ఉంటాయన్నారు. పాత భవనాలు, పగుళ్లు గల నిర్మాణాలను ఖాళీ చేయడం మేలని సూచించారు. 1969లో భద్రాచలంలో అత్యధికంగా 5.7 తీవ్రతతో భూకంపం వచ్చిందన్నారు. రిక్టర్ స్కేలుపై 6 లోపు ప్రమాదాలు జరగవని, మన దగ్గర ఈ ముప్పు లేదని శేఖర్ తెలిపారు.

# అమరుల ఆశయాలు ఆకాంక్ష లకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా..

### కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్

### ప్రజా తీర్పు కు ఏడాది పూర్తి సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి శు భాకాంక్షలు తెలిపిన ఐలయ్య యాదవ్



**సంస్థాన్ నారాయణపూర్, డిసెంబర్ 04(క్రైమ్ మిర్రర్):** తెలంగాణా రాష్ట్ర కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరుల ఆశయాల కు ఆకాంక్ష లకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. 10సంవత్సరాల బిఆర్ఎస్ పాలనా లో అవినీతి అక్రమాలు దోపిడీ అరాచకాల కు పాల్పడుతు ప్రజా సంపద ను కొల్లాకొడుతూ నియంత పాలనా చేశారని అందుకే కెసిఆర్ కు వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చి సంవత్సరం అయినా వారి తీరు మారలేదాన్నారు. కెసిఆర్ ప్రభుత్వని ఓడించి కాంగ్రెస్ కు ప్రజా తీర్పు ఇచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ఐలయ్య యాదవ్ కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు.తెలంగాణా కోసం పోరాటం చేసిన వారందరిని కెసిఆర్ ప్రభుత్వం అవమానాపరిచితే... ఉద్యమ కారుల సలహాలు సూచనలతో కాంగ్రెస్ ప్రభుత్వం నీతి నిజాయితీగా సమర్ధవంతమైన పాలనా నియోజకవర్గంలో రాష్టంలో జరుగుతుందని చెప్పారు. ఏడాది కాలం లో 25 లక్ష ల మంది కి 21వేల కోట్లతో 2 లక్ష ల వరకు రైతు ఋణ మాపి చేసి,రైతు బంధు,రైతు బీమా పంటల బీమా,వడ్ల కు 500 బోనస్ తో ఒక్క రైతు సంక్షేమ నికి 50 వేల కోట్ల రూపాయల ను ఖర్చు చేసిన ఘానత కాంగ్రెస్ ప్రభుత్వనిదే అన్నారు.54వేల ప్రభుత్వ ఉద్యోగలు భర్తీ చేసి,స్పోర్ట్స్,స్కిల్,యూనివర్సిటీ పెట్టి,ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పెట్టి విద్య రంగానికి పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందన్నారు. 500 రూపాయలకె గ్యాస్ . 200యూనిట్ వరకు ఇంటికి ఉచిత విద్యుత్ ఇచ్చి సంక్షేమఅభివృద్ధి ని చేస్తుంటే కెసిఆర్ కుటుంబ తట్టుకోలేక ప్రభుత్వం పై అసత్యప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు.ఒక్క సంవత్సరం లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పని 10 ఏండ్ల బిఆర్ఎస్ పాలనా లో కూడా చేయలేదన్నారు.%ఎతీం% పాలనా లో నీళ్లు నిధులు నియమాకాలు కెసిఆర్ కుటుంబ నీకె వచ్చాయని కాంగ్రెస్ ప్రభుత్వంలో ని సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు, ఎమ్మెల్యే లు రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని చెప్పారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

**క్రైమ్ మిర్రర్, ములుగు(ప్రతినిధి):** జిల్లాలోని పస్రా-తాడ్వాయి మార్గం మధ్య జలగలంచ వద్ద ఆర్టీసీ బస్సు, లారీ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లతో పాటు 30 మంది ప్రయాణికులు గాయపడగా.. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడడంతో వాహనాలను మేడారం మీదుగా పస్రాకు మళ్లించారు. బస్సు వరంగల్-2 డిపోకు చెందినదిగా ఆర్టీసీ సిబ్బంది తెలిపారు.






# పుప్పాలగూడలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన నిర్మాణానికి మంజూరైన 45 లక్షలు ఏమైయ్యాయి.

### వెంటనే భవన నిర్మాణ పనులు ప్రారంభించి ప్రతిమ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలి

### మణికొండ మున్సిపాలీటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ

**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భవన నిర్మాణానికి, విగ్రహ ఏర్పాటుకు అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని మణికొండ మున్సిపాలీటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు. పుప్పాలగూడలో నాయకులు సునీతరాజ్‌కుమార్, గుట్మీది నరేందర్‌ల ఆధ్వర్యంలో ప్రజల మద్దతుతో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ గతంలో 2019లో పుప్పాలగూడలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పేరున 45 లక్షల బడ్జెట్‌తో పాత గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశశారన్నారు. ఆ బడ్జెట్ ఎటు దారి మళ్లించారో ఇప్పటి వరకు ఎవరికి తెలియడం లేదన్నారు. మణికొండ మున్సిపాలిటీ కమీషనర్‌ను ప్రశ్నించిన చేప్పలేకపోతున్నారన్నారు. వెంటనే ఈ భవనం నిర్మించాలని, అలాగే అంబేద్కర్ ప్రతిమ ఏర్పాటుకు అనుమతి మంజూరు చేయాలన్నారు. పాత కాలం నుంచి నర్సింహ్మా స్వామి గుడి పక్కనుంచి శ్మశానవాటికు వెళ్లడానికి ఉన్న దారిని తిరిగి ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 150 మంది నుంచి సంతకాల సేకరణ తీసుకున్నామని గురువారం కూడా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నవీన్‌కుమార్, కుంభగళ్ల ధనరాజ్, విఠల్, ప్రకాష్, అందె లక్ష్మణ్‌రావు, సంగం శ్రీకాంత్, ఉపేంద్రనాద్‌రెడ్డి, నాయుడు, గణేష్, ఏర్పుల శ్రీకాంత్, సుమన్, శ్రీబాబు, నర్సింహ్మా, రమేష్, ప్రవీణ్, కిరణ్, ఆరీఫ్, బొడ్డు శ్రీధర్, శ్రీహరి, సురేందర్, నవీన్, రమేష్, వినయ్, శ్రీనివాస్‌లతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరుతో పేద దళితుల భూములు తీసుకోవద్దు

### కేవీపీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్, సీపీఎం కార్యదర్శి జాజుల రుద్రకుమార్.



**గండిపేట్(క్రైం మిర్రర్):** అభివృద్ధి పేరుతో పేద దళితుల భూములు తీసుకోవద్దని కేవీపీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్, సీపీఎం కార్యదర్శి జాజుల రుద్రకుమార్‌లు అన్నారు. గండిపేట మండలం నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లి సీపీఎం పార్టీ గండిపేట మండల కన్వీనర్ జాజాల రుద్రకుమార్, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్‌లు వట్టినాగులపల్లి గ్రామానికి సంబంధించిన పేదలకు కేటాయించిన ప్రభుత్వ భూమిని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 132 గత మూడు తరాలుగా ఆ భూమిని వ్యవసాయం చేసుకోని దళితులు జీవనం సాగిస్తున్నారన్నారు. ఎస్సీలకు సంబంధించిన 52 ఎకరాల ఆ గ్రామంలోని దళితులకు ఇందిరాగాంధీ ప్రభుత్వం కేటాయించిందన్నారు. భూములకు ఏపిక్ సముస్తా వాళ్లు మాకు 2007లో కేటాయించారని ఇప్పుడు వచ్చి రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుంఆ బలు తీసుకోవాలని చూస్తున్నారన్నారు.ఆ భూమి మీదనే దళిత కుటుంబాలు ఆధారపడి జీవనం సాగిస్తున్నాయన్నారు. ప్రభుత్వం పునరాలోచించి దళితుల భూముల జోలికి వస్తే దళితుతలందరిని ఐక్యం చేసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ప్రస్తుతానికి మామిడి తోట ఇతర వ్యవసాయ పనులు కోనసాగిస్తున్న గ్రామానికి సంబంధించి గత ప్రభుత్వంలో వారికి పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. అభివృద్ధి పేరుతో భూములు తీసుకోవాలని చూడడం సరైంది కాదన్నారు. దళితులకు సంబంధించిన భూములు తీసుకోవడం కోసం హైజింగ్ బోర్డు సోసైటీ వారు ప్రయత్నం చేస్తున్నారన్నారు. గత రెండు రోజుల నుంచి హౌజింగ్ బోర్డు సిబ్బంది వారిని నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. భూమిని లాక్కోవాలని చూస్తే అక్కడ ఉన్నటువంటి రైతుల పక్షాన గ్రామ ప్రజల పోఆన నిరంతరం సీపీఎం పార్టీ, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఇతర ప్రజా సంఘాలు కలుపుకోని పోరాటం చేస్తామన్నారు. దళితులకు న్యాయం జరిగే వరకు వారి వెంట ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ డప్పు ప్రవీణ్‌కుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా నాయకులు బచ్చులకూర స్వామి, రాజు, స్వామి తదితరులున్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలు గాలికి వదిలిన కాంగ్రెస్ ప్రభుత్వం

## ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలి.. అప్పటి వరకు బీజేపీ పోరాటం ఆగదు

## రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి





**గండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు దరిద్రం పట్టుకుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి పిలుపు మేరకు మణికొండ మున్సిపాలిటీలో రాజేంద్రనగర్ అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. కాళీ మందిర్ నుంచి నార్సింగి, మణికొండ మర్రిచెట్టు వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి హజరై బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఆరు గ్యారంటీలలో అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను గాలికి విదిలేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అవినీతి రాజకీయాలు చేస్తుందన్నారు. పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమాన్ని గాలికి వదిలి తమ సొంత ప్రయోజనాలకు పాటుపడుతుందన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలను హామీల మాయలో పెట్టి ఓట్లు వేసుకున్న తరువాత వారిని గాలికి వదిలేసిందన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేసేంత వరకు బీజేపీ పోరాడుతుందన్నారు. ప్రజలను మోసం చేస్తూంటే తాము చూస్తు ఊరుకోమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అంజన్‌కుమార్, రాష్ట్ర యువ మోర్చా అధ్యక్షుడు మహేందర్, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ వై.శ్రీధర్, రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్‌యాదవ్, మహాలింగంగౌడ్, వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దుద్దాల లక్ష్మినారాయణ, మండె నాగేష్, నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షుడు చిక్కిరి భిక్షపతియాదవ్, మణికొండ అధ్యక్షులు బీరప్ప, బండ్లగూడ అధ్యక్షులు మహేష్‌యాదవ్, అత్తాపూర్ అధ్యక్షులు సాబాద విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శులు నరేష్‌యాదవ్, నరసయ్యచారి, శివరాజ్, బుచ్చిరెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



### అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా

## ఫీల్డ్ అసిస్టెంట్ కలీద్ ఫాషా కు సన్మానం ...!

**జగిత్యాలజిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలం చిల్వాకోడూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలైన వికలాంగులకు ఎక్కువ పని దినాలు కల్పించినందుకు ప్రశంసా పత్రం అందజేసిన అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రాజు డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ప్రసాద్ అడిషనల్ డి ఆర్ డి ఓ మదన్మోహన్. జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

### బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర




**గండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాలు కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర అన్నారు. బుధవారం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టారు. 7వ డివిజన్‌లోని వ్యాలీ వ్యూ ఎంక్లేవ్, 10వ డివిజన్‌లోని బాబామ్మ కాలనీ,ప 18వ డివిజన్‌లోని అభ్యుదయ నగర్ కాలనీలలో పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పద్మావతిపాపయ్యయాదవ్, నాయకులు సురేష్‌గౌడ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కూకట్ పల్లి లో అంబరానంటిన కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు...



**కూకట్‌పల్లి, డిసెంబర్ 04 (క్రైమ్ మిర్రర్) :** కూకట్పల్లి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. తెలంగాణా లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు మంగళవారం మూసాపేట వై జంక్షన్ వద్ద కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో నాయకులు ఉత్సవాలను అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శ్రేణులకు పంచిపెట్టి, పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చారు. కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ రేవంత్ రెడ్డి జిందాబాద్ అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. అక్కడ వున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ బీజేపీ, బిఆర్ఎస్ నాయకులకు, వారి పాలనపై చాలెంజ్ చేశారు. వారు ఇచ్చిన అమలు చేయని ఎక్కడైనా ఎప్పుడైనా చర్చకు సిద్ధమన్నారు. చార్జిషీట్ వేయాల్సివస్తే ముందుగా బిజెపి, బిఆర్ఎస్ పార్టీల మీదే వేయాలన్నారు. ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని రూ .8 లక్షల కోట్ల అప్పులపాలు చేసిన చరిత్ర కెసిఆర్ ది అన్నారు. రూ. 53 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ప్రభుత్వం భారతదేశంలోనే ఎక్కడా లేదన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసి చూపిస్తుందన్నారు. పేద ప్రజలకు ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ మాత్రమే అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సత్యం శ్రీరంగం, శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, నాగిరెడ్డి, వేణు,లక్ష్మయ్య, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అబద్ధపు హామీలు నమ్మి మోసపోయి తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు....

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్‌పల్లి, డిసెంబర్ 04 (క్రైమ్ మిర్రర్) :** కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన అబద్ధపు హామీలు బూటకపు మాటలు నమ్మి మోసపోయిన ప్రజలు తిరిగి మళ్లీ గులాబీ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైదర్ నగర్ డివిజన్ లో ఉద్యమకారులు శ్రీకాంత్, కూకట్ పల్లి డివిజన్ మాజీ అధ్యక్షులు లక్ష్మీనారాయణతో పాటుగా 50 మంది ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ మోసపూరిత హామీలతో పేద ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలమైన ఇప్పటివరకు పెన్షన్లు పెంచలేదని అందించాల్సిన సంక్షేమ పథకాలు అమలు చేయకపోగా సంవత్సరం ముగిసిందని ప్రభుత్వం విజయోత్సవ సభలు చేసుకుంటున్నారు. ప్రజలకు ఏమి చేశారని ఏ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించారని సంబరాలు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రశ్నించారు. ఈ ప్రభుత్వ విధానాలను అర్థం చేసుకొని ఉద్యమకారులు ప్రజలు తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని రాబోయే రోజుల్లో మళ్లీ వచ్చేది కెసిఆర్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ , మాజీ కార్పొరేటర్ రంగారావు, ఎర్రబెల్లి సతీష్ రావు, పెద్ద భాస్కర్, సింగం శ్రీకాంత్ నరసింగ్ రావు , విష్ణు , రషీద్ రాము షాదుల్లా రవీందర్ బాలరాజు యాదవ్ రబ్బానీ నరేందర్ రెడ్డి సాజిద్ రాంబాబు బాల హరీష్ రావు ,రోజా రామకృష్ణ గౌడ్ , కిరణ్ యాదవ్, గోపరాజు శ్రీనివాస్ రావు, వెంకట్ రావు, షరీఫ్ హమీద్, కలీం , సత్తార్ తదితరులు పాల్గొన్నారు.



## భూగర్భ డ్రైనేజీ పనులను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి...

**కూకట్‌పల్లి, డిసెంబర్ 04 (క్రైమ్ మిర్రర్) :** అభివృద్ధి పనులలో భాగంగా నూతన భూగర్భ డ్రైనేజీ పనులను వేగవంతం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అందుబాటులోకి తీసుకురావాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులకు సూచించారు. నియోజకవర్గ పరిధిలోని కెపిహెచ్బి నుండి గోపాల్ నగర్ మార్గంలో పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ పనులను, బాలాజీ నగర్ లో డివిజన్ ఖైతాలపూర్ పార్క్ వద్ద డ్రైనేజీ లేక రోడ్ల పైన నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని తెలుసుకొని స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, శిరీష బాబురావు తో కలిసి బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో శంకుస్థాపన చేసిన డ్రైనేజీ పైప్ లైన్ పనులు జాప్యం జరుగుతుందని అధికారులు ఆలస్యం చేయకుండా త్వరలో వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా బాలాజీ నగర్ డివిజన్ కైతలాపూర్ పార్కు వద్ద డ్రైనేజీ నీళ్లు రోడ్డుపై చేరడం వలన ప్రజలు నడవడానికి ఇబ్బందులు పడుతున్నారని డ్రైనేజీకి కావలసిన నిధుల అంచనా వేయాలని అధికారులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, మాజీ కార్పొరేటర్ బాబురావు, రాజేష్ రాయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఫుల్ బాగ్ కాలనీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా...

### బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి...

**బాలానగర్, డిసెంబర్ 04 (క్రైమ్ మిర్రర్):** బాలానగర్ డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు అహర్నిశలు కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధి ఫుల్ బాగ్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ నివాసాల నుండి డ్రైనేజీ నీరు సాఫీగా వెళ్లడానికి స్థానిక బాలనగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి చొరవతో నూతన పైప్ లైన్ పనులు బధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దాదాపు డ్రైనేజి పైప్ లైన్ పనులు పూర్తి కావస్తున్న సందర్భంగా వాటర్ వర్క్స్ బాలానగర్ సెక్షన్ డిజియం షంషేర్ తో కలిసి జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఫూల్ బాగ్ కాలనీ అధ్యక్షులు సభాపతి రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మందడి సుధాకర్ రెడ్డి, దేవులపల్లి కృష్ణమూర్తి, శ్రీకోటేశ్వరరావు, అజిముద్దిన్, దిట్టకవి గౌతమ్, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 5-12-2024


# ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తున్న ఇసుక లారీలు...





సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్

**వందలాది ఇసుక లారీలు ప్రధాన రోడ్డు పై నిలుపుదల...**

**రోడ్డు భద్రత చర్యలు తీసుకొని అధికారులు..**

**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 4 (క్రైమ్ మిర్రర్ ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఇసుక ర్యాంపుల నుండి ఇసుక తోలకోలం కోసం వచ్చే వంద లాది లారీలు చర్ల, వెంకటాపురం రహదా రిలో గొల్లగూడెం సమీప ప్రాంతం నుండి సుబ్బంపేట గ్రామ వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర ప్రధాన రోడ్డుపైనే నిలుపుదల చేసి రోజుల తరబడి ఉంటున్నాయని దీంతో రోడ్లపై వాహనాలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని బస్సులలో ప్రయా ణికులకు గంటల కొద్ది సమయం పడుతుందని ప్రజలకు ప్రయాణికులకు వాహనాలకు ఆటో లకు పాదాచారులకు తీవ్ర ఆటంకాలను కలిగి స్తున్న రోడ్లపై నిలుపుదల చేసిన ఇసుక లారీల ను తక్షణమే తొలగించాలని, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ డిమాండ్ అధికారులను చేశారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ఇసుక ర్యాంపుల దగ్గరకు ఇసుక తోలకాల కోసం వచ్చే భారీ వాహనాలు లారీలు రాత్రింబవళ్లు తేడా లేకుండా రద్దీగా ఉంటున్నా యని రోడ్డు భద్రతను కాపాడాల్సిన అధికారులు ఇసుక రేసింగ్ కాంట్రాక్టర్ కు వత్తాసు పలు కుతున్నారనే తేట తెల్లమౌ వుతుంది. రోడ్డు భద్రత ఏర్పాట్లు చేసి ప్రజలకు, ప్రయాణికులకు ఎటువంటి ఆటంకాలు ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన అధి కారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన పరిచా రు.ఇసుక ర్యాంపు తొలకాలలో కాంట్రాక్టర్ల కంటే అధికారులు ఎక్కువ చొరవ చూపుతున్నారని విమర్శించారు. చర్ల మండలం కత్తిగూడెం, వీరాపురం, జిపిపల్లి గ్రామాల గోదావరి పరివాహ ప్రాంతాలలో ఉన్న ఇసుక ర్యాంపులు దగ్గరకు వచ్చే లారీలు రోడ్డుపై నిలుపుదల ఉండడంతో బస్సులలో ప్రయాణించే ప్రయాణికులు అగచాట్లు చెప్పలేనివన్నారు. వెంకటాపురం నుండి భద్రాచలం వైద్యం కోసం బస్సులో వెళ్తున్న గర్భిణీ మహిళ చర్ల మండలం సుబ్బంపేట నుండి చర్లకు చేరుకోవడానికి లారీలు నిలుపుదల ఉండడంతో రోడ్డుపై ట్రాఫిక్ వలన ఎక్కువ సమయం పట్టడంతో పురిటి నొప్పులతో బుధవారం ఉదయం అల్లాడిపోయిందన్నారు.రోడ్డుపై అధిక ట్రాఫిక్ తో ప్రజలు ప్రయాణికులు అనేక ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్న అధికారులు ఇసుక రేసింగ్ కాంట్రాక్టర్ల పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై అనేక అనుమానాలకు తావిస్తుందని మండిపడ్డారు. ప్రజా ప్రతినిధులకు పాలకులకు అధికారులకు ప్రజలు ముఖ్యమా..? లేక ఇసుక వ్యాపారులే ముఖ్యమా ప్రశ్నించారు.అధికారుల నిర్లక్ష్యం ప్రయాణికులకు ప్రజలకు రక్షణ లేకుండా పోతుందని ఇసుక లారీలు రోడ్లపై నిలిచిపోవడంతో అనేక వాహనాలకు ప్రజలకు ఇబ్బందిగా ఏర్పడిందని ఈ విషయంలో అధికారులు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమే కారణమన్నారు.

**చర్ల వెంకటాపురం ప్రధాన రోడ్డు పై నే వారి వాహనాలు నిలుపుదల..**

గత నెలలో కూడా ఇదే రీతిలో చర్ల వెంకటాపురం ప్రధాన రహదారిలో వందలాది లారీలు నిలుపుదల చేస్తే భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్ల%శీ% వెంకట్రావు మరియు అధికారులు మెజార్టీ ప్రజల అభిప్రాయాన్ని తెలియజేసి లారీలను అరికట్టాలని మొరపెట్టుకున్నప్పటికీ పట్టించు కోవడంలేదని ఆవేదన వ్యక్తు పరిచారు. ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ప్రజలు పడుతున్న ఇబ్బందులు, ప్రయాణికుల ప్రాణాల కంటే ఇసుక నిర్వాహకులకే ఎక్కువ ప్రాధాన్య ఇస్తున్నట్లు తేటతెల్లమైందన్నారు. ఇప్పటికైనాసంబంధిత శాఖల అధికారులు ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని రోడ్డు భద్రత నియమాలు పాటించి చర్ల వెంకటాపురం ప్రధాన రోడ్డుపై ఉన్న నిలిచి ఉన్న ఇసుక లారీలను తొలగించి రోడ్డు ప్రమాదాలు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీఎఫ్ ఆల్ ఇండియా ట్రైబల్పురం జిల్లా నాయకులు గొంది ముయ్యన్న ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మహిళా సంఘాలకు రూ 2.85 కోట్లు రుణాలు పంపిణీ



**కోదాడ డిసెంబర్ 04 క్రైమ్ మిర్రర్ :** ఎమ్మెల్యే పద్మావతి ప్రత్యేక చొరవతో ఇందిర మహిళా శక్తి పథకం కింద 35 సంఘాలకు మంజూరైన రూ.2.85 కోట్ల విలువైన రుణాల చెక్కును మునిసిపల్ చైర్మన్ సామినేని ప్రమీల చేతుల మీదుగా బుధవారం సంఘ బంధాలకు అందజేశారు. వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కమిషనర్ రమాదేవి, వార్డు కౌన్సిలర్లు గంధం యాదగిరి, షాబుద్దీన్, కర్రి శివ, తిప్పిరి శెట్టి సుశీల, ఖదీర్, సంఘ బంధాల సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను నోటిసు బోర్డులో ప్రదర్శించాలి: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 04 (క్రైమ్ మిర్రర్ ):** గురువారం సాయంత్రంలోగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను జిల్లాలోని అన్ని తాసిల్దార్ మరియు గ్రామపంచాయతీ కార్యాలయాల నోటీస్ బోర్డ్ లో ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తాసిల్దారులను ఆదేశించారు. బుధవారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు ఎంపిక మరియు సమగ్ర ఇంటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియపై అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు,జిల్లా అధికారులు తాసిల్దారులు,ఎంపీడీవోలు,మున్సిపల్ కమిషనర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రూరల్ గ్రామాలలో డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా అండ్ రిపేర్ ప్రక్రియ పూర్తి అయిన మండలాలు ఇంకా పూర్తి కానీ మండలాలకు సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. పాల్వంచలో డేటా ఎంట్రీ పూర్తి అయిన వెంటనే ములకలపల్లి డేటా ఎంట్రీ ప్రక్రియ కు సహాయం అందించాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు.అనంతరం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులను నిర్దేశిత ఫార్మేట్ ద్వారా పూర్తి చేయాలని, దరఖాస్తు తో పాటు దరఖాస్తుదారులు ఫోటో మరియు ప్రస్తుతం నివాసముంటున్న గృహం యొక్క ఫోటో పొందుపరచాలన్నారు. డిసెంబర్ 5 సాయంత్రంలోగా నిర్దేశిత ఏ బి సి లబ్ధిదారుల జాబితాను జిల్లాలోని అన్ని తాసిల్దార్ మరియు గ్రామపంచాయతీ కార్యాలయాల నోటీస్ కోర్టులో ప్రదర్శించాలని తాసిల్దారులను ఆదేశించారు. ప్రదర్శించిన జాబితాలో అభ్యంతరాలు స్వీకరించటం కోసం గ్రామసభలు నిర్వహించాలని, గ్రామ సభలు వీలైతే గ్రామపంచాయతీ కార్యాలయం పరిధిలో లేదా గ్రామాల్లోని నిరుపేద అవసాల వద్ద నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభలో ఎక్కడ నిర్వహించేది తాసిల్దార్ మరియు గ్రామపంచాయతీ కార్యాలయాలు నోటీస్ బోర్డ్ లో ప్రజలకు విధంగా ప్రదర్శించాలన్నారు. గ్రామ సభలలో వచ్చిన అభ్యంతరాలపై సత్వరమే విచారణ చేపట్టి తగిన నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలోఅందుబాటులో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధం చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎటువంటి సమస్యలు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# డివైఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక.......

## అధ్యక్ష కార్యదర్శులుగా ఆదినారాయణ, సతీష్ బాబు.



భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 04 (క్రైమ్ మిర్రర్): భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ భద్రాచలం పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం స్థానిక సాంబర్ ఆఫ్ కామర్స్ బిల్లింగ్ ఆవరణలో జరిగిన డివైఎఫ్ఐ విస్తృస్థాయి జనుల బాడీ సమావేశంలో 15 మందితో నూతన కమిటీని ఎన్నుకోగా పట్టణ అధ్యక్షులుగా ఆదినారాయణ కార్యదర్శిగా దారిశెట్టి సతీష్ బాబు కోశాధికారిగా వాకధాని మురళి తో పాటు 15 మంది నీ పట్టణ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో యువతీ యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరంతరంగా పోరాటం నిర్వహించేందుకు కార్యక్రమాలు రూపొందించుకుంటామని తెలిపారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారకుండా ఒక చిన్న సంస్థల సహకారంతో పలు సామాజిక సేవా కార్యక్రమాలు రూపొందించి యువతను సత్మార్గంలో పెట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పాలకుల అవలంబిస్తున్న యువజన వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని పట్టణ వ్యాప్తంగా 20 వార్డులలో యువతీ యువకులు గుర్తించి స్థానిక కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆ కమిటీల ద్వారా స్థానిక సంస్థల పరిష్కారం కోసం నిరంతరం కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వరూప, గౌతమి, శ్రీ ప్రియ, ప్రదీప్, శ్రీను, రాజు, పృథ్వి, బాబు తదితరులు పాల్గొన్నారు

# మోడల్ స్కూల్లో ఫుడ్ పాయిజన్ తో అనారోగ్యం ఏర్పడిన విద్యార్థిని పరామర్శించిన బీసీ సంఘం నాయకులు...

## మోడల్ స్కూల్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి...

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్...




**దేవరకొండ టౌన్ డిసెంబర్ 04 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి.::** పీఏపల్లి మండలం దుగ్యాల మోడల్ స్కూల్ లో నిన్నటి నుంచి ఫుడ్ పాయిజన్ వల్ల అనారోగ్య పరిస్థితి ఏర్పడి దేవరకొండ ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విద్యార్థులను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ కలిసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీసి విద్యార్థితో మాట్లాడారు.డాక్టర్ తో కూడా మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఆస్పత్రి ఆవరణలో ఆర్డిఓ ఉండగా ఆర్డిఓ గారిని మోడల్ స్కూల్ విద్యార్థులపై వివరాలు తెలుసుకొని తక్షణమే సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని వినతి పత్రం అందజేశారు. మోడల్ స్కూల్లో సరైన మెనూ పాటించకుండా పౌష్టికి ఆహారం లోపం వల్ల పురుగు ఉన్నటువంటి స్టాక్ బియ్యం సమయపాలన భోజనం అందించకపోవడం వలన విద్యార్థులు ఇబ్బందులకు గురై అనారోగ్య పరిస్థితి ఏర్పడుతుంది. నియోజకవర్గంలో అయినటువంటి అన్ని హాస్టల్లో సందర్శించి ఈ ప్రాంతంలో ఉన్నటువంటి బీసీ ఎస్టీ ఎస్సీ మైనారిటీ పేద విద్యార్థులు చదువుకోవడం వల్ల ఇలాంటి పరిస్థితి ఏర్పడడం వలన చదువుకు దూరమై పరిస్థితి నెలకొంటుంది. సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ న్యాయం చేయాలి. చేయని యెడల పెద్ద ఎత్తున వందలాది మంది విద్యార్థులు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్, ఆర్డిఓ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో చోల్లేటి భాస్కరాచారి, బహుజన మేధావి డాక్టర్ ఏకుల రాజారావు,మాకం చంద్రమౌళి, లౌడియ భాష నాయక్, మునిని సత్యం తదితరులు పాల్గొన్నారు.




# తోటి వారికి సహాయం చేయడమే మాగంటి సూర్యంకి ఇచ్చే నిజమైన నివాళి....

## మాగంటి ప్రసాద్ బాబు, రమేష్ బాబు.. దుప్పట్లు పంపిణీ చేసిన మాగంటి కుటుంబ సభ్యులు......!

**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 04 (క్రైమ్ మిర్రర్ ):** ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు అవకాశం ఉన్న మేరకు తోటి వారికి సహాయం పడటమే మాగంటి సూర్యంకి ఇచ్చే నివాళి అని లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు రమేష్ బాబులు స్పష్టం చేశారు. బుధవారం పట్టణంలోని సాయిబాబా గుడి పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి వృద్ధులకు దివ్యాంగులకు శీతాకాల నేపథ్యంలో షిరిడి సాయిబాబా ఆలయ మాజీ అధ్యక్షులు లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు మాగంటి సూర్యం జ్ఞాపకార్థం దుప్పట్లను పంపిణీ చేసి ఆహార పొట్లాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాగంటి సూర్యం పేరు మీద అన్నదానంతో పాటు వృద్ధులకు దివ్యాంగులకు దుప్పట్లను పంపిణీ చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంతో విద్యాసంస్థను ఏర్పాటు చేసి ఎంతోమంది ఈ ప్రాంత విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలబెట్టిన మాగంటి సూర్యం మన మధ్యలో లేకపోయినా ఆయన చూపిన బాటలో పయనిస్తూ ఆన ఆయన ఆశయాలను కొనసాగించేందుకు ప్రతిక్షణం శ్రమిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాగంటి సూర్యం మనవడు సాయి సూర్య తో పాటు విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు

# కల్వకోల్ నుంచి అమీర్ పేట వరకు రోడ్డు విస్తరణ..



**ప్రతీ ఊరుకు రోడ్డు ၊ ప్రతీ అమ్మకూ ఇల్లు**

**ఇదే సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన లక్ష్యం ၊ కెఎల్ఆర్**

**కల్వర్టుల నిర్మాణాల్లో రాజీ వద్దు ၊ కమీషన్లు ఇవ్వొద్దు**

**రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ၊ కె ఎల్ ఆర్**

**మహేశ్వరం ప్రతినిధి(క్రైమ్ మిర్రర్ ):** గత ప్రభుత్వంలో మాదిరిగా ఈ కాంగ్రెస్ సర్కార్ లో లంచాలు, కమీషన్ల ఉండవని కాంట్రాక్టర్లను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి,మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హెచ్చరించారు. మహేశ్వరం మండలం కల్వకోల్ నుంచి అమీర్ పేట వరకు రోడ్డు విస్తరణ, కల్వర్టుల నిర్మాణాలను కాంగ్రెస్ ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ.. నాణ్యమైన సిమెంట్, ఇసుకను వాడి రోడ్డు, కల్వర్టులు నిర్మించాలని... దశాబ్దాల పాటు మన్నిక ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.రోడ్డు నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు లక్ష్మారెడ్డి 5 కి. మీ.మేర రూ.8 కోట్లతో డబుల్ లైన్ రోడ్డు నిర్మాణం జరుగుతోందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో ప్రతీ గ్రామానికి రోడ్డు – ప్రతీ అమ్మకు ఇల్లు – అవ్వకు పెన్షన్ ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని లక్ష్మారెడ్డి చెప్పారు. ఈకార్యక్రమంలో భాగంగా కల్వకోల్ లో ఇటీవల మరణించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయిని భీంరెడ్డి దశదిన కర్మలో కె ఎల్ ఆర్ పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులు గోపాల్ రెడ్డి, హన్మంతరెడ్డి,భూపాల్ రెడ్డిని పరామర్శించారు కాంగ్రెస్ నాయకులు. ఈకార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## కొంపల్లి సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం తనిఖీ చేసిన ఎంఎల్ఏ రాజగోపాల్ రెడ్డి

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండలములోని కొంపల్లి సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రంలో సిసిఐ అధికారులు ఇబ్బందులు పేడుతున్నారని రైతులు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో బుధవారం రోజు సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తనిఖీ చేశారు.. వాతావరణ పరిస్థితులు మారిన నేపథ్యంలో ట్రాక్టర్లు వచ్చిన వెంటనే తేమ శాతం చెక్ చేయాలని సిసిఐ అధికారులకు సూచించారు. రైతులను ఇబ్బందులు పెట్టకుండా వచ్చిన ట్రాక్టర్ ను వెంటనే దిగుమతి చేసుకోవాలన్నారు..

## యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా ప్రమోద్ రెడ్డి



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా మునుగోడు మండల పరిధిలోని ఎలగలగూడెం గ్రామానికి చెందిన మేకల ప్రమోద్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక మెజార్టీతో గెలిచారు. 13277 ఓట్లతో గెలుపు పొందారు.ఈ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ప్రమోద్ రెడ్డి గెలుపుతో మునుగోడు మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ నాయకుల సంబరాలు జరుపుకున్నారు.

## ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణ త్వరగా అమలు చెయ్యాలి

**సాహసం రాష్ట్ర అధ్యక్షులు డా.ముప్పారం ప్రకాశం డిమాండ్**





హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 04: ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసుకోవచ్చని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు ఇచ్చినంక కూడా ఇంకా కమిషన్ల పేరుతో కాలయాపన చేయడం ఎంత వరకు సబబు అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని సాహసం రాష్ట్ర అధ్యక్షులు డా.ముప్పారం ప్రకాశం ప్రశ్నించారు.వర్గీకరణ అంశం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియమించిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ మాజీ న్యాయమూర్తి డా.షమీం అత్తర్ తన బృందంతో బుధవారం నాడు సంగారెడ్డి విశ్రాంతి భవనం నందు కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ప్రకాశం మాట్లాడుతూ వర్గీకరణ అంశంపై అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత కమిషన్ల పేరుతో కాలయాపన చేస్తూ షెడ్యూల్ కులాల మధ్యలో తారతమ్యాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం చూడకూడదని ప్రకాశం హెచ్చరించాడు. న్యాయస్థానం తీర్పిచ్చినంక వర్గీకరణ బిల్లు అమలు చేయాల్సింది పోయి, విచారణ పేరుతో సాగదీయడం ఈ రాష్ట్ర ముఖ్యమంత్రికి తగదన్నారు. ఈ రాష్ట్రంలో వర్గీకరణ అమలు చేయడమే కదా ఆగింది. ఇంకా ఈ ప్రభుత్వానికి ఏం వివరణ కావాలని అన్నారు. ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణ త్వరగా అమలు చెయ్యాలి ప్రకాశం డిమాండ్ చేశారు.



## బొక్క బాలకృష్ణరెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

**సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా బొక్క బాలకృష్ణరెడ్డి నియామకం**

చేవెళ్ల (క్రైమ్ మిర్రర్ ):సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా మొయినాబాద్ మండలం కనకమామిడి గ్రామానికి చెందిన బొక్క బాలకృష్ణరెడ్డి నియమితులయ్యారు.ఈ శుభసందర్భంగా కొందరు శాలువా కప్పి సన్మానించగా..మరికొందరు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు చాటారు. సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమితులైన బాలకృష్ణరెడ్డి..గతంలో సీనియర్ నాయకుడిగా కొనసాగి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశాడు.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తీవ్రంగా కృషి చేశారు.నా ఎన్నిక పట్ల ప్రత్యక్షంగా,పరోక్షంగా సహకరించిన ప్రతివారికి ప్రత్యేక ధన్యవాదములని బాలకృష్ణరెడ్డి తెలిపారు.

## బొక్క బాలకృష్ణరెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

**-సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా బొక్క బాలకృష్ణరెడ్డి నియామకం**





**చేవెళ్ల (క్రైమ్ మిర్రర్ ):**సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా మొయినాబాద్ మండలం కనకమామిడి గ్రామానికి చెందిన బొక్క బాలకృష్ణరెడ్డి నియమితులయ్యారు.ఈ శుభసందర్భంగా కొందరు శాలువా కప్పి సన్మానించగా..మరికొందరు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు చాటారు. సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమితులైన బాలకృష్ణరెడ్డి..గతంలో సీనియర్ నాయకుడిగా కొనసాగి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశాడు.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తీవ్రంగా కృషి చేశారు.నా ఎన్నిక పట్ల ప్రత్యక్షంగా,పరోక్షంగా సహకరించిన ప్రతివారికి ప్రత్యేక ధన్యవాదములని బాలకృష్ణరెడ్డి తెలిపారు.


# కొణిజేటి రోశయ్యకు పుష్పాంజలి ఘటించిన సీఎం రేవంత్ రెడ్డి

**విగ్రహ ఏర్పాటుకు ర్యలు తీసుకుంటామని హామీ**


**నాలుగో వర్ధంతిలోపు విగ్రహ ఏర్పాటు జరగాలని ఆకాంక్ష**



హైదరాబాద్: హైదరాబాద్ లో మాజీ సీఎం రోశయ్య విగ్రహ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రోశయ్య వర్ధంతి కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. పలు సందర్భాల్లో రోశయ్య తనను ప్రోత్సహించారని గుర్తు చేసుకున్నారు.ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్యకు సీఎం రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. రోశయ్య 3వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఆర్యవైశ్య ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు హైదరాబాద్ లో ఏదైనా మంచి ప్రదేశాన్ని గుర్తిస్తే అక్కడ రోశయ్య విగ్రహ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నాలుగో వర్ధంతిలోపు విగ్రహ ఏర్పాటు జరగాలని ఆకాంక్షించారు. రోశయ్య వర్ధంతి కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. శాసనమండలి, శాసనసభలో పోటీ పడి స్పీచ్ ఇవ్వాలన్న స్ఫూర్తిని రోశయ్య ఇచ్చారని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా రోశయ్య క్రమశిక్షణ పాటించడం వల్లనే 16 వేల కోట్ల మిగులు బడ్జెట్ తో తెలంగాణ ఏర్పడిందన్నారు."చుక్క రామయ్య,ప్రొఫెసర్ నాగేశ్వర్, రోశయ్య లాంటి వారి మధ్య శాసనమండలిలో ఎమ్మెల్సీ గా మాట్లాడేందుకు నేను భయపడ్డాను. నీటి పారుదల శాఖ పైన మండలిలో నేను మాట్లాడినప్పుడు నన్ను తన ఛాంబర్ కు పిలిపించుకొని ప్రోత్సహించారు. ప్రతిపక్ష సభ్యుడినైనప్పటికి మండలి గౌరవం పెంచాలన్న ఉద్దేశంతో రోశయ్య నన్ను ఆనాడు ప్రోత్సహించారు. ప్రతిపక్షం లో ఉన్నప్పుడు ప్రశ్నించాలి. పాలక పక్షంలో ఉన్నప్పుడు పరిష్కరించాలని రోశయ్య నాకు సూచించారు" అని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. చట్టసభల్లో అనాటి స్ఫూర్తి కొరవడిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలకు సభలో మాట్లాడే అవకాశం ఇవ్వొద్దన్నట్లుగా పరిస్థితులు తయారయ్యాయన్నారు. "రోశయ్య కుటుంబం రాజకీయాల్లో లేదు. సీఎంగా, గవర్నర్ గా,వివిధ హోదా ల్లో 50 యేళ్ల పైగా రాజకీయాల్లో గొప్పగా రాణించారు. తమిళనాడు గవర్నర్ గా ఎవరు వెళ్లినా వివాదాల్లో కూరుకుపోతుంటారు..కాని రోశయ్య అక్కడ వివాదాలు లేకుండా రాణించారు. అనాటి ముఖ్యమంత్రులకు రోశయ్య కుడి భుజం లా వ్యవహారించడం వల్లనే వారు సమర్థంగా పనిచేశారు. రోశయ్య లాంటి సహచరులు ఇప్పుడు లేకపోవడం పెద్ద లోటు. ప్రతిపక్షాల నుంచి వచ్చే ప్రశ్నల నుంచి ప్రభుత్వాన్ని రోశయ్య కంచె వేసి కాపాడేవారు" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. నెంబర్ 2 స్థానంలో రోశయ్య ఉండాలని ఆ నాటి ముఖ్యమంత్రులు కోరుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. "ముఖ్యమంత్రి స్థానం కోసం ఏ నాడు రోశయ్య తాపత్రయపడలేదు. రోశయ్య నిబద్ధత కారణంగానే అన్ని హోదాలు ఆయన ఇంటికి వచ్చాయి. సభలో సమస్యలను వ్యూహాత్మకంగా ఎదుర్కొవాలంటే రోశయ్య ఉండాలనే ముద్ర ఆయన బలంగా వేశారు. రాజకీయాల్లో ఆర్య వైశ్యులకు సముచిత స్థానం ఇస్తాం. నేను హైదరాబాద్ వ్యక్తినని గతంలో రోశయ్య స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున రోశయ్య విగ్రహం ఏర్పాటు చేస్తాం" అని స్పష్టం చేశారు.

## గూండా, సామాజిక వ్యతిరేక కార్యకలాపాల
# నిరోధక చట్టం పటిష్టం : సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** గూండా, సామాజిక వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కఠినంగా ఉందని సుప్రీంకోర్టు బుధవారం పేర్కొంది. పిటిషన్‌పై విచారణ సందర్భంగా జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. 2023 మేలో గూండా చట్టం కింద పెండింగ్‌లో ఉన్న విచారణలను నిలిపివేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు తిరస్కరించింది. దాంతో పిటిషన్ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. విచారణకు సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. ఈ పిటిషన్ గతేడాది నవంబర్‌లో సుప్రీంకోర్టు యూపీ ప్రభుత్వ స్పందన కోరింది. దీంతో గ్యాంగ్‌స్టర్ చట్టం కింద పిటిషనర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా సుప్రీంకోర్టు స్టే విధించింది. విచారణ సందర్భంగా పిటిషనర్ తరపున న్యాయవాదులు గౌరవ్ అగర్వాల్, తన్వి దూబే వాదనలు వినిపించారు. యూపీ గ్యాంగ్‌స్టర్ చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ఎఫ్ఐఆర్ నిరాధారమని పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్ దాఖలు



చేయడం న్యాయ ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని పిటిషనర్ ఆరోపించారు. పిటిషనర్‌పై గ్యాంగ్‌స్టర్ల చట్టాన్ని వర్తింపజేయడం పక్షపాతంతో కూడుకున్నదని, ఇది పోలీసు, న్యాయ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడమేనని పిటిషనర్ పేర్కొన్నారు. బుధవారం పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. తొలుత 1986 చట్టంలోని సెక్షన్ల కింద అక్రమ మైనింగ్ కేసు నమోదు చేశారని.. ఒకే అభియోగంపై రెండుసార్లు కేసు నమోదైందన్నారు. గూండా చట్టాన్ని విమర్శించిన ధర్మాసనం దాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఈ చట్టంలోని కొన్ని నిబంధనల రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన మరో పిటిషన్‌ను కూడా కోర్టు విచారిస్తుందని ధర్మాసనం తెలిపింది. అంతకుముందు హైకోర్టులో పిటిషనర్ తరఫు న్యాయవాది గ్యాంగ్‌స్టర్ చట్టం కింద నమోదైన కేసులో తనను ఇరికించారని వాదనలు వినిపించారు. పిటిషనర్ పేరు లేని మరో కేసు ఆధారంగానే గ్యాంగ్‌స్టర్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఆయన తరపు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు.



## కొల్లాం జిల్లాలో రోడ్డు ప్రమాదం
### బస్సును ఢీకొట్టిన లారీ.. ఒకరి మృతి


**తిరువనంతపురం, (క్రైమ్ మిర్రర్):** కేరళ రాష్ట్రం కొల్లాం జిల్లాలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. శబరిమల భక్తులతో వెళ్తున్న బస్సును లారీ ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. డజను మందికిపైగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం తెల్లవారుజామున 3:45 గంటల ప్రాంతంలో ఆర్యన్‌కావు గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది. అతి వేగంగా వెళ్తున్న లారీ.. బస్సును బలంగా ఢీ కొట్టింది. దీంతో బస్సు రోడ్డు పక్కన 40 అడుగుల లోతులోకి పడిపోయింది. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. మృతుడు సేలంకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఈ ప్రమాదంలో చిన్నారులు, వృద్ధులు సహా మొత్తం 16 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుల్లో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

## ఢిల్లీ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు
### సంభల్‌కు బయల్దేరిన రాహుల్, ప్రియాంక గాంధీ
### అడ్డుకున్న పోలీసులు



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని సంభల్ లో న్యాయస్థానం ఆదేశాల మేరకు ఓ ప్రార్థనా మందిరంలో సర్వే చేస్తుండగా అల్లర్లు చెలరేగిన విషయం తెలిసిందే. ఈ అల్లర్లలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఆయన సోదరి ప్రియాంక గాంధీ వాద్రా బుధవారం సంభల్‌కు బయల్దేరారు. అయితే, వారిని ఘాజీపూర్ సరిహద్దు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. బారికేడ్లను వారి వాహనాలకు అడ్డుపెట్టారు. సంభల్ వెళ్లేందుకు అనుమతి నిరాకరించారు. దీంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసుల తీరుపై కాంగ్రెస్ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బారికేడ్లను ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. రాహుల్ కారు దిగి పోలీసులతో మాట్లాడినప్పటికీ వారు ఎలాంటి అనుమతీ ఇవ్వలేదు. చేసేదేమీ లేక రాహుల్, ప్రియాంక సరిహద్దు వద్దే వెనక్కి తిరిగారు. ఢిల్లీకి బయల్దేరారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ.. 'మేము సంభల్‌కు వెళ్లాలనుకున్నాం.. కానీ పోలీసులు అడ్డుకున్నారని చెప్పారు. 'సంభల్ వెళ్లేందుకు పోలీసులు మమ్మల్ని అనుమతించడం లేదు. అక్కడికి వెళ్లడం నా హక్కు. కానీ వారు నన్ను అడ్డుకుంటున్నారు. సంభల్ వెళ్లి అక్కడి పరిస్థితుల గురించి తెలుసుకోవాలనుకుంటున్నాం. అక్కడ ఏం జరుగుతోందో చూడాలనుకుంటున్నాం. కానీ మమ్మల్ని అక్కడికి వెళ్లకుండా అడుగడుగునా అడ్డుకుంటున్నారు' అంటూ రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంభల్‌కు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంపై ప్రియాంక గాంధీ స్పందించారు. రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేత అని, ఆయనకు రాజ్యాంగపరమైన హక్కులు ఉన్నాయన్నారు. ఆయన్ని అడ్డుకోవడం సరికాదన్నారు.

## ఏపీ ప్రజలకు సంక్రాంతి కానుక ఇదే..



**క్రైమ్ మిర్రర్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు మరో భారీ శుభవార్త చెప్పను న్నారు. సంక్రాంతి కానుకగా మరో సంచలన పథకాన్ని అమలు చేయబోతున్నట్లు తెలుస్తోంది. గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్న ప్రతి సారీ సంక్రాంతి వచ్చిందంటే చాలు రాష్ట్ర ప్రజలకు ఏదో ఒక రూపంలో కానుకలు అందించేవారు. అయితే ఈ సారి భారీ మెజారిటీతో అధికారం చేపట్టిన కూటమి మరికొద్ది రోజుల్లో రానున్న సంక్రాంతికి ఎటువంటి కానుకలు ఇవ్వనుందో అని ప్రజలలో లోనూ ఆసక్తి నెలకొంది.కొన్ని రోజులుగా రాష్ట్ర ప్రజలు కూటమి మేనిఫెస్టోలో ఉన్న వాటిని ఎప్పుడెప్పుడు అమలు చేస్తారా అని ఎదురు చూస్తున్నారు. తాజాగా సీఎం చంద్రబాబు దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేశారు. ఈ తరుణంలో వచ్చే సంక్రాంతికి ఏ పథకాన్ని సీఎం చంద్రబాబు సర్కార్ అమలు చేయబోతోందోనని ప్రజలు వేయి కళ్లతో చూస్తున్నారు. అయితే గతంలో కూటమి సర్కార్ ఆగస్టు 15వ తేదీ నుంచి రాష్ట్రంలోని ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమలు చేస్తుందనే ప్రచారం జరిగింది. అయితే ప్రభుత్వం దీనికి సంబంధించి ఎలాంటి అప్డేట్ ఇవ్వలేదు. తాజాగా ఈ పథకాన్ని సంక్రాంతి కానుకగా రాష్ట్రంలో అమలు చేసే మహిళలకు మేలు జరిగే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ఈ పథకాన్ని సంక్రాంతి నుంచి ప్రారంభించే యోచనలో ఉన్నట్లు సమాచారం. అయితే ఈ పథకానికి సంబంధించి ప్రభుత్వం ఇప్పటి వరకు ఎటువంటి ప్రకటన చేయలేదు.మరోవైపు ఈ పథకానికి సం బంధించి ప్రభుత్వం ఇప్పటికే పక్క రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణాలో ప్రత్యేక బృందాల ద్వారా అధ్యయనం చేసి డీటెయిల్డ్ రిపోర్ట్ తయారు చేసినట్లు తెలుస్తోంది. ఈ పథకాన్ని అమలు చేయడా నికి కావాల్సిన విధివిధానాలు, ఏ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాలి, ఆర్టీసీపై పడే భారం, రాష్ట్ర ఖజానాపై పడే భారాలపై అధికారులు నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందించినట్లు సమాచారం.రాష్ట్రంలో పలువురు మంత్రులు ఇదివరకే ఈ పథకాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని వెల్లడించారు. త్వరలోనే ఈ పథకానికి కావాల్సిన, అవసరమైన నిధులు, కేటాయింపు చాల్సిన బస్సులు వంటి వాటిపై ఆర్టీసీ అధికారులతో ప్రభుత్వం చర్చలు జరిపే అవకాశం ఉంది. అయితే సంక్రాంతికి కూటమి సర్కార్.. ఉచిత బస్సు పథకం మే కాకుండా తల్లికి వందనం, 18 ఏళ్లు నిండిన మహిళలకు రూ.1,500 ఆర్థిక సాయం పథకాల్లో ఏదో ఒకదానిని అమలు చేసే అవకాశం ఉంది. ఈ పథకాల అమలుపై ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. వీలైనంత త్వరగా ప్రభుత్వం వీటిని అమలు చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఎందుకంటే ఈ పథకాలు అమలోకి వస్తే రాష్ట్ర ప్రజలకు భారీ లబ్ధి చేకూరనుంది.

## జగన్ అవినీతి, నిర్లక్ష్యాన్ని మాత్రమే ప్రశ్నిస్తున్నా
### సెకీ ఒప్పందాలపై ఏసీబీకి ఫిర్యాదు చేస్తాం
### పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రకటన

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** అదానీ ముడుపుల కేసు వ్యవహారంలో మాజీ సీఎం జగన్ పై ఏసీబీకి ఫిర్యాదు చేస్తామని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రకటన చేశారు. జగన్ అవినీతి, నిర్లక్ష్యాన్ని మాత్రమే ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. తాను పర్సనల్ గా మాట్లాడితే జగన్ ఇంట్లో నుంచి కూడా అడుగు బయటపెట్టరంటూ సీరియస్ కామెంట్స్ చేశారు. అదానీతో చేసిన ఒప్పందాన్ని చంద్రబాబు ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అసలు డీల్ రద్దు చేయడానికి చంద్రబాబు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 6 నెలలు అయిందని%౼% మరి మీ సూపర్ సిక్స్ ఎక్కడ? అని షర్మిల నిలదీశారు. సూపర్ సిక్స్ పథకాలను కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. సూపర్ సిక్స్ ప్రకటన చేసే నాటికి గత సీఎం జగన్ 8 లక్షల కోట్లు అప్పులు చేసి పెట్టారని%౼%ఈ విషయం చంద్రబాబు కి తెలుసన్నారు."రైతుకి 20 వేల ఆర్థిక సహాయం అన్నారు. 20 లక్షల మందికి ఉద్యోగాలు అన్నారు.. ఎప్పుడు ఇస్తారో తెలియదు. 20 లక్షల ఉద్యోగాల విషయంలో ఎప్పుడు కల్పిస్తారు.. టైమ్ బాండ్ అంటూ ఏమీ లేదు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అన్ని 15 వేలు ఇస్తా అన్నారు.. ఈ ఏడాది గడిచి పోయింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదు" అని విమర్శలు గుప్పించారు.అదానీ వ్యవహారంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 1750 కోట్లు ముడుపులు తీసుకున్నారని షర్మిల చెప్పారు."ఈ అంశంపై అమెరికా కోర్టుల్లో కేసు నమోదు అయింది. ఇంత జరిగినా కూటమి ప్రభుత్వం ఎటువంటి చర్యలు లేవు. చంద్రబాబు.. అదానీ పేరు కూడా ఎత్తడం లేదు. జగన్ కి చంద్రబాబు కి ఏమిటి తేడా ? జగన్.. రాష్ట్రాన్ని సొంత ప్రయోజనాల కోసం తాకట్టుపెట్టాడు. నా పేరు లేదు అని జగన్ అతి తెలివిగా మాట్లాడాడు. అప్పుడు చీఫ్ మినిస్టర్ అంటే జగన్ కాదా ? మీది అతి తెలివినా? వెర్రితనమా ? రాష్ట్రానికి 25 ఏళ్లు అదానీ పవర్ ఒక భారంపక్క రాష్ట్రాల్లో 1.99 పైసలు అమ్ముతుంటే...ఇక్కడ 2.49 పైసలు ఎక్కువ పెట్టి ఎందుకు కొన్నారు?" అని వైఎస్ షర్మిల ప్రశ్నించారు. "జగన్ గారు ఎందుకు 25 ఏళ్లకు అదానీ తో ఒప్పందం చేశారు..? టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అదానీ డీల్ పెద్ద కుంభకోణం అని ఆందోళన చేసింది. కోర్టు లో కూడా కేసులు వేసింది. పెద్ద ఎత్తున ముడుపులు అందాయని పయ్యావుల కేశవ్ ఆరోపణలు చేశాడు. మరి మీరు అధికారంలో ఉన్నారు. ఈ విషయం పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ? అన్ని ఆధారాలు దగ్గర పెట్టుకొని ఎందుకు మౌనంగా ఉన్నారు ? మీరు జగన్ చేసిన డీల్స్ రద్దు చేయలేదు అంటే... అవి సక్రమం అని ఒప్పుకుంటారా ? లేక అదానీ కి చంద్రబాబు బయపడుతున్నారా?" అని షర్మిల నిలదీశారు. వైసీపీ నేతల వ్యాఖ్యలకు షర్మిల కౌంటర్ ఇచ్చారు. తాను మాట్లాడేది పర్సనల్ కాదని చెప్పుకొచ్చారు. "నేను పర్సనల్ మాట్లాడితే జగన్ ఇంట్లో నుంచి అడుగు బయటపెట్టడు.



## ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించండి
### గవర్నర్‌ను కోరిన ఫడ్నవీస్ బృందం

**ముంబై, (క్రైమ్ మిర్రర్):** మహారాష్ట్రలో ఎట్టకేలకు కొత్త ప్రభుత్వం కొలువుదీరబోతోంది. ఎన్నికల ఫలితాలు వెలువడి 11 రోజులైనా సీఎం ఎంపికపై పీటముడి వీడకపోవడంతో సస్పెన్స్ కొనసాగింది. చివరకు సీఎం ఎంపికపై మహాయుతి కూటమిలోని మూడు పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదరడంతో ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. బుధవారం ఉదయం బీజేపీ శాసనసభాపక్షం సమావేశమై దేవేంద్ర ఫడ్నవీస్‌ను తమ నాయకుడిగా ఎన్నుకుంది. మధ్యాహ్నం దేవేంద్ర ఫడ్నవీస్.. కూటమిలోని శివసేన పార్టీ అధ్యక్షుడు ఏక్‌నాథ్ షిండే, ఎన్సీపీ అధ్యక్షుడు అజిత్ పవార్‌లతో కలిసి మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను కలిసి తమను ప్రభుత్వ ఏర్పాటు ఆహ్వానించాలని కోరారు. తమకు ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన బలం ఉన్నదని చెప్పారు. కాగా దేవేంద్ర ఫడ్నవీస్ రేపు (నవంబర్ 4న) సాయంత్రం దక్షిణ ముంబైలోని ఆజాద్ మైదాన్‌లో మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఆయనతోపాటు ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ ఇద్దరూ ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణస్వీకారం చేస్తారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, వివిధ బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు తదితరులు హాజరుకానున్నారు.

## పీఎస్ఎల్వీ సీ59 ప్రయోగం వాయిదా
### సాంకేతిక లోపం తలెత్తడంతో నిర్ణయం



**శ్రీహరికోట,(క్రైమ్ మిర్రర్):** పీఎస్ఎల్వీ సీ59 ప్రయోగం వాయిదా పడింది. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఇవాళ నింగికి ఎగరాల్సిన ప్రోబా3 స్పేస్‌క్రాఫ్ట్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో ప్రయోగాన్ని రేపటికి వాయిదా వేస్తున్నట్లు ఇస్రో ప్రకటించింది. గురువారం సాయంత్రం 4.12 నిమిషాలకు ప్రయోగం ఉంటుందని ఇస్రో చెప్పింది. కృత్రిమ సూర్య గ్రహణాన్ని సృష్టించడం ద్వారా భానుడి గుట్టు విప్పేందుకు ఐరోపా అంతరిక్ష సంస్థ (ఈఎస్ఏ)కు చెందిన ప్రోబా-3 మిషన్ శాటిలైట్లను ఇస్రో నింగిలోకి పంపుతున్నది. నిజానికి ఇవాళ సాయంత్రం 4.06 గంటలకు పీఎస్ఎల్వీ-సీ59 రాకెట్ ద్వారా ఈ ప్రయోగాన్ని నిర్వహించాల్సి ఉంది. కానీ సాంకేతిక లోపంతో ప్రయోగాన్ని వాయిదా వేశారు. ప్రోబా-3 మిషన్‌లో రెండు ఉపగ్రహాలు (కరోనాగ్రాఫ్ స్పేస్‌క్రాఫ్ట్, ఆక్యుల్టర్ స్పేస్‌క్రాఫ్ట్) ఉన్నాయి. మొత్తం దాదాపు 550 కిలోల బరువు ఉండే ఈ ఉపగ్రహాలను అతి దీర్ఘవృత్తాకార కక్ష్యలో ప్రవేశపెడతారు. కృత్రిమ గ్రహణాన్ని సృష్టించడం ద్వారా సూర్యుడి బాహ్య వాతావరణమైన కరోనాను అధ్యయనం చేయడమే ప్రోబా-3 లక్ష్యం. ఆ రెండు ఉపగ్రహాలు పరస్పరం సమన్వయం చేసుకుంటూ క్రమపద్ధతిలో భూకక్ష్యలో విహరించనున్నాయి.

## ఎవరీ నారాయణ్ సింగ్ చౌరా..?
### సుఖ్‌బీర్ సింగ్ బాదల్ కాల్పులపై ఘటనపై నిందితుడి గుర్తింపు



**అమృత్‌సర్, (క్రైమ్ మిర్రర్):** శిరోమణి అకాలీ దళ్ చీఫ్, పంజాబ్ మాజీ డిప్యూటీ సీఎం సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌పై ఓ దుండగుడు ఇవాళ కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. గన్‌తో ఫైర్ చేసిన అతన్ని నారాయణ్ సింగ్ చౌరాగా గుర్తించారు. అతను మాజీ ఖలిస్తానీ మిలిటెంట్. అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయం వద్ద సేవాదార్ విధులు నిర్వర్తిస్తున్న సుఖ్‌బీర్‌పై నారాయణ్ సింగ్ కాల్పులు జరిపాడు. గతంలో అకాల్ ఫెడరేషన్ చీఫ్‌గా చేశాడతను. పాకిస్థాన్‌లో శిక్షణ పొందాడు. సిక్కు తీవ్రవాదంపై పుస్తకాలు రాశాడు. మూడుసార్లు అతను పాకిస్థాన్‌కు వెళ్లాడు. 1995లో అతను ఇండియాకు వచ్చాడు. పంజాబ్ మాజీ సీఎం బియాంత్ సింగ్ హత్య కేసులో చౌరా అనుమానితుడిగా ఉన్నాడు. 2004లో బురెయిల్ జైలు నుంచి పారిపోయిన కేసులోనూ అనుమానితుడిగా ఉన్నాడు. బియాంత్ సింగ్‌ను హత్య చేసిన బబ్బార్ ఖల్సా ఇంటర్నేషనల్ చీఫ్ గుజతార్ సింగ్ హవారాతో పాటు నలుగురు వ్యక్తులు జైలులోని బరాక్ నెంబర్ 7 నుంచి పారిపోయారు. 2004 , జనవరి 21వ తేదీన ఆ ఎస్కేప్ ఘటన చోటుచేసుకున్నది. చౌరాపై మొత్తం 30 కేసులు ఉన్నాయి. 2010 మే 8వ తేదీన అతనిపై ఎక్స్‌ప్లోజివ్స్ యాక్టు కింద కేసు నమోదు చేశారు. అమృత్‌సర్‌లోని సివిల్ లైన్స్ పోలీసు స్టేషన్‌లో ఆ కేసు నమోదైంది. యూఏపీఏ చట్టం కింద కూడా అతనిపై అమృత్‌సర్, తరన్ తారన్, రోపర్‌లో కేసులు రిజిస్టర్ అయ్యాయి.

క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు


# మంత్రి పదవి కోసమే మాల కులస్తులను రెచ్చగొడుతున్న వివేక్



**మందమర్రి టౌన్ డిసెంబర్ 04 క్రైమ్ మిర్రర్:** మంత్రి పదవి కోసమే చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాల కులస్తులను రెచ్చగొడుతున్నాడని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నూరి సమ్మయ్య మాదిగ బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి పదవి కోసం ఎమ్మెల్యే వివేక్ మాలలను రెచ్చగొడుతూ తన రాజకీయ పబ్బం గడుపుతున్నాడని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో చెన్నూరు పరిధిలో ఎవరు మాలలు పోటీ చేసిన మాదిగల ఓట్లు వేసి గెలిపించారని అది గుర్తుంచుకోవాలని విద్య ఉద్యోగాల్లో వెనుకబడ్డ మాదిగలను అభివృద్ధిలోకి తేవాలన్న ఉద్దేశంతో ప్రాధాన్య నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణకు మద్దతు పలికారాన్ని చివరికి సుప్రీంకోర్టు కూడా వర్గీకరణ అనుకూలంగా తీర్పులు ఇచ్చిందని తెలిపారు. మాలలను విమర్శించలేదని అందరం ఒకటే అనే విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. చెన్నూర్ లో వివేక్ బెల్లంపల్లిలో వినోద్ వీరిద్దరూ ఏ ఒక్క మాల కులస్తుని ఎదగకుండా అడ్డుపడుతున్నారని మాల కులస్తులు ఆలోచించుకోవాలని సూచించారు. చెన్నూరులో బెల్లంపల్లిలో ఎక్కువ శాతం ఉన్న నేతకానిలు ఎస్సీ వర్గీకరణను హర్షిస్తున్నారని కానీ ఒక మాలలు ఎందుకు వ్యతిరేకిస్తున్నారు చెప్పాలని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత మల్లికార్జున కరిగే కూడా వరంగల్ సభలో వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడారని ఒకసారి గుర్తు చేసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి అన్ని రాష్ట్రాల కంటే ముందే సుప్రీంకోర్టు తీర్పును ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తానని చెప్పడం హర్షణీయమని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వివేక్ కుటుంబం రాజకీయాలలో తిరుగుతూ డబ్బులు ఆస్తులు పెంచుకుంటున్నారు తప్ప దళితుల కోసం వారు చేసింది ఏమీ లేదని అన్నారు. మందకృష్ణ మాదిగ కు ఎన్నో రాజకీయ పార్టీలు అవకాశాలు ఇచ్చిన ఎమ్మెల్యేగా ఎంపీగా రాజ్యసభ లాంటి పదవులను కూడా ఆయన విస్మరించారని అలాంటి వ్యక్తిని విమర్శించే స్థాయి వివేక్ లేదని పేర్కొన్నారు . దళితుల కోసం ఏనాడు పట్టించుకోని కాక కుటుంబం ఆస్తులు పెంచుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని ఏ ఒక్క దళితునికి సహాయం చేసిన దాఖలాలు లేవని వారి పేర్కొన్నారు. ఇప్పటికైనా వివేక్ వర్గీకరణకు మద్దతు ఇవ్వాలని మాదిగ మాలలు అందరు ఒకటేనని వారి మధ్య చిచ్చు పెట్టవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అసంపల్లి శివ, మిట్టపల్లి బాబు, జిలకర శంకర్, ఆసంపల్లి అఖిల్, అయిందాల సది, సంగీ రవి, నంది పాట రవి, తదితరులు పాల్గొన్నారు.



## పది రోజుల్లో ముగ్గురు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం దారుణం....

### ర్యాంకుల పేరిట విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురిచేసే విధానాలను ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు మానుకోవాలి...

### ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్...

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 04 (క్రైమ్ మిర్రర్):** దాదాపు పది రోజుల వ్యవధిలో ముగ్గురు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం దారుణం అని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ అన్నారు. ర్యాంకుల పేరిట విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురిచేసే విధానాలను ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు మానుకోవాలి. విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న కాలేజీలపై ప్రభుత్వం త్వరలో కఠిన చర్యలు తీసుకుంటుంది. విద్యార్థులు అధైర్యపడి క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకొని తల్లితండ్రులకు గర్భశోకం మిగిల్చవద్దని కోరిన గొల్ల జాన్ తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు ఏదైన అత్యవసర సమస్య ఉంటే నా మొబైల్ నెంబర్ ను 9700444090 లేదా %అంబఅస్త్రశీశ్రీశ్రీఖయిశీష్ట్రఅఏస్త్రఘిఅశ్రీ.ఛశీఎ% ఈమెయిల్ కు తెలియజేయాలని, చావు సమస్యకు అంతిమ పరిష్కారం కాదు – బ్రతికి సాధించాలని విద్యార్థులకు గొల్ల జాన్ తెలిపారు.

## త్వరలోనే ప్రజలకు సన్న బియ్యం

### చండూరులో గ్యాస్ ఏజెన్సీ ఏర్పాటుకు కృషి

### ఈ నెలాఖరి వరకూ ధాన్యం సేకరణ.. డీఎస్ఓ వెంకటేశ్వర్లు



**క్రైమ్ మిర్రర్,నల్గొండ బ్యూరో:** ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు త్వరలోనే సన్న బియ్యం పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటుందని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి(డీఎస్ఓ) వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని ఆయన కార్యాలయంలో క్రైమ్ మిర్రర్ తో మాట్లాడారు. మూడు నెలల్లో పంపిణీ ప్రారంభమవుతుందని చెప్పారు. చండూర్ లో గ్యాస్ ఏజెన్సీ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని క్రైమ్ మిర్రర్ ఆయన దృష్టికి తీసుకెళ్లగా చండూరులో గ్యాస్ ఏజెన్సీ ఏర్పాటు ఎప్పటినుండో పెండింగ్ లోనే ఉందని గ్యాస్ ఏజెన్సీ ఏర్పాటుకు కృషి చేస్తామని ఆయన వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ముమ్మరంగా సాగుతుందని తగిన తేమశాతంతో ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని తెలిపారు. ఈ నెలాఖరి వరకు ధాన్యం సేకరణ జరుగుతుందన్నారు. సన్న రకానికి ప్రభుత్వం 500 బోనస్ ఇస్తుందని తెలిపారు. పిడిఎస్ బియ్యం పక్కదారి పట్టిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పాదయాత్రగా వెళ్లిన బాబుల్‌రెడ్డినగర్ అయ్యప్ప స్వాములు తమిళనాడు దుండిగల్‌కు చేరిక






గండిపేట్(క్రైం మిర్రర్): శబరిమలై అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లిన స్వాములు తమిళనాడు దుండిగల్‌కు చేరుకున్నారు. బాబుల్‌రెడ్డినగర్ ప్రాంతానికి చెందిన అయ్యప్ప మాల ధరించిన స్వాములు రమేష్ రెడ్డి గురు స్వామి,వెంకటేష్ గురు స్వామి,కిషోర్ స్వామి,శంకర్ స్వామి,నాగరాజు స్వాములు కాటేదాన్ అయ్యప్ప దేవాలయం నుంచి శబరిమలై మహా పాదయాత్రకు బయలుదేరారు. స్వాములు 32వ రోజు తమిళనాడు దుండిగల్ చేరుకున్నారు. స్వాములంతా కలిసి ఉమ్మడిగా మహా పాదయాత్ర చేస్తూ శబరిమలై అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్తున్న స్వాములను సోమ శ్రీనివాస్ గుప్తా, జగన్, రాజు కాలినడకన అయ్యప్ప స్వామిని దర్శించుకోని తిరిగి రానున్నారు. తెలిపారు

## సమాజంలో మార్పు రావాలంటే మహిళలతోనే : ఎంఎల్ఏ రాజగోపాల్ రెడ్డి

### మునుగోడులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### ప్రతి పేదోడికి ఇందిరమ్మ ఇల్లు వస్తుంది

### అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన ఉంటా

### ఇంటికి లక్ష్మీదేవి ఇల్లాలే





**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండలంలో పలు అభివృద్ధి పనులకు బుదవారం ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. పులిపలుపుల గ్రామములో తన సొంత ఖర్చులతో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డిజిటల్ క్లాస్ ల కోసం మెటీరియల్ ఇప్పించి,క్లాస్ రూమ్ ను ప్రారంభించి,20 లక్షల వ్యయంతో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర భవన నిర్మాణంకు ,బిరెల్లిగూడెం లో 20 లక్షల రూపాయల వ్యయంతో గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి, కొరటికల్ గ్రామంలో 2 కోట్ల 30 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించే 33/ 11 కెవి సబ్ స్టేషన్ లకు వివిధ శాఖల అధికారులతో కలిసి ఎంఎల్ఏ రాజగోపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మునుగోడు రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సెర్ఫ్ ఆధ్వర్యములో నిర్వహించిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని ఆరు మండలాలలో 1692 మహిళా సంఘాలకు 15 కోట్ల 20 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలు, 1184 మహిళా స్వయం సహాయక సంఘాలకు 46 లక్షల 72,000 వడ్డీ లేని రుణాలు, ఆరు మండలాల్లోనే 816 మహిళా సంఘాలకు 17 కోట్ల 32 లక్షల రుణాలను ప్రభుత్వం తరపున అందజేశారు. మీ అందరి ఆశీర్వాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది నీకు అండగా ఉండాల్సిన బాధ్యత మాపై ఉందన్నారు. మహిళా శక్తికి ఉన్నంత శక్తి విశ్వంలో ఎవరికి లేదనీ, రాబోయే రోజుల్లో మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు.. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన ఉంటానని,ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం నుండి అందాల్సిన సంక్షేమ పథకాలు అందేలా చూస్తా అన్నారు..వివిధ శాఖల అధికారులు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.





## బంగ్లాదేశ్ లో హిందువులకు భద్రత కల్పించండి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** బంగ్లాదేశ్ లో హిందువులపై హిందూ దేవాలయాలపై స్వామీజీల పై దాడులకు నిరసనగా శ్రీ శైవ క్షేత్ర పీఠాధిపతులు, హిందూ ధర్మ పరిరక్షకులు, భారత ధర్మ దేవత బిరుదాంకితులు పరమపూజ్య శ్రీ శ్రీ శ్రీ శివ స్వామీజీ వారి సూచన మేరకు శ్రీ శైవ క్షేత్ర పీఠం తెలంగాణ వారి ఆధ్వర్యంలో మంగళవారము నాడు బంగ్లాదేశ్ లో హిందువులపై దాడిని ఖండిస్తూ నిరసన ర్యాలీ శ్రీ శైవ క్షేత్ర పీఠం టెలిఫోన్ కాలనీ నుండి కొత్తపేట శ్రీ భవాని మాత దేవస్థానం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. బంగ్లాదేశ్లో హిందువుల పై దాడులు హేయమైన చర్య అని, హిందువులపై జరుగుతున్న దాడులపై బంగ్లాదేశ్ ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి దాడులు చేసిన దోషులను కఠినంగా శిక్షించాలంటూ బంగ్లాదేశ్ లో దేవాలయాలకు, హిందువులకు, తగిన రక్షణ కల్పించాలంటూ డిమాండ్ చేశారు. విశ్వ ధర్మ పరిరక్షణ వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పరమ పూజ్య శ్రీశ్రీశ్రీ ఆత్మానంద భారతి స్వామీజీ, శ్రీ శివ కామేశ్వరి మాతాజీ, రామకృష్ణాపురం డివిజన్ కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, కుమార్ కార్యనిర్వాహక అధ్యక్షులు, శ్రీ శైవ క్షేత్రము విజయవాడ అయిత హైమ శ్రీ శైవ క్షేత్ర వనితా శక్తి ఇంటర్నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ తెలంగాణ కోటేశ్వరరావు శ్రీ శైవ క్షేత్ర పీఠం మేనేజర్ తెలంగాణ జగిని శ్రీనివాస్‌వాసవి ఇంటర్నేషనల్ పరివార్ రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ దూబే, భవాని మాత దేవాలయం చైర్మన్ భవన ఋషి, సామ మూర్తి, వాసు, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సరైన భోజనాన్ని అందించాలి:శ్రీలత



**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాంపూర్(కలన్)కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత మేడం పిట్లం మండలం మద్దెల చెరువులో నిర్వహిస్తున్నటువంటి నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్షను బుధవారం పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతగా ఉండేలా చూసుకోవాలని,విద్యార్థులకు సరైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ప్రాథమిక పాఠశాల బండపల్లి పాఠశాలను సందర్శించి,తరగతి గదులను పరిశీలన చేసి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు సుంఖ్య న్యాయక్,గోపి,ఆయా పాఠశాలల సిబ్బంది మంత్రి మధుసూదన్,అరుణ్ కుమార్, జ్యోతిలక్ష్మి,శ్రీనివాస్,హనుమాన్లు,లావణ్య,జ్యోతి,సాయిలు,మహేందర్ రెడ్డి,సిఆర్పి గోపాల్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.